
ఆంధ్రజ్యోతి
20
మెదక్
ఆదివారం 7 జనవరి 2018





మెదక్‌లోని సిద్ధార్థ్ పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో ముగ్గులు వేస్తున్న మహిళలు

ఇలపై ఇంద్రధనస్సులు

అవనిపై హరివిల్లుల కాంతులు విరజిమ్మాయి. రంగవల్లులు సిగ్గుల మొగ్గలై అలరింపజేశాయి. సింగిడి రంగులు పుడమితల్లిని పులకింపజేశాయి. ఆంధ్రజ్యోతి – ఏబీఎన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాటా జెమిని టీ ముత్యాల ముగ్గుల పోటీలు.. టేస్టు పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు సౌజన్యంతో శనివారం మెదక్ పట్టణం వెంకట్రావ్‌నగర్ కాలనీలోని సిద్ధార్థ్ మోడల్ హైస్కూల్ ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. జిల్లా నలు మూలల నుంచి మహిళలు భారీగా తరలివచ్చారు. పోటీల్లో పాల్గొని చక్కని ముగ్గులను వేసి ప్రతిభను కనబర్చారు. సిద్ధార్థ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధినేత కె.శ్రీనివాస్ చౌదరి, సంధ్యారాణి స్పాన్సర్లుగా వ్యవహరించగా, ముఖ్య అతిథులుగా జాయింట్ కలెక్టర్ నగేశ్, ఆర్డీవో నగేశ్, డీఎఫ్‌వో సంధ్యారాణి హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు.



ముగ్గులను తిలకిస్తున్న జేసీ నగేశ్, ఆర్డీవో నగేశ్, స్పాన్సర్లు శ్రీనివాస్ చౌదరి, సంధ్యారాణి తదితరులు

ఆకట్టుకున్న ముత్యాల ముగ్గులు

- అందమైన రంగవల్లులతో అతివల ప్రతిభ
- ఏబీఎన్–ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీలకు విశేష స్పందన
- ప్రథమ విజేతగా రామాయంపేటకు చెందిన అవంతి ఎంపిక
- బహుమతులను అందజేసిన జేసీ నగేశ్, ఆర్డీవో నగేశ్, డీఎఫ్‌వో పద్మజారాణి
- స్పాన్సర్లుగా వ్యవహరించిన కె.శ్రీనివాస్‌చౌదరి, సంధ్యారాణి

5



మొదటి బహుమతి సాధించిన ముగ్గుతో విజేత అవంతి

జన నేతకు ఘన నీరాజనం

- జిల్లావ్యాప్తంగా పద్మారెడ్డి పుట్టిన రోజు వేడుకలు.
- భారీగా కేకుల కటింగ్
- కోలాహలంగా మారిన పట్టణం
- ఉప సభాపతికి శుభాకాంక్షల వెల్లువ

4 లో



మెదక్ క్యాంపు కార్యాలయంలో పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులకు గజమాల వేసి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



ఘణాపురానికి జలకళ

యాసంగి సాగుకు సింగూరు ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన 0.3 టీఎంసీల నీరు ఘనపురం ఆనకట్టకు చేరుకున్నది. శనివారం సాయంత్రం ఆనకట్ట పూర్తిగా నిండి నీటితో కళకళలాడుతున్నది. ఆయకట్టు కింద రాంపూర్, కిష్టాపూర్, మెదక్ మండలాల గ్రామాలకు చెందిన సుమారు 23 వేల ఎకరాల్లో సాగుకురైతులు సన్నద్ధమవుతున్నారు.

–కొల్చారం

మంజీరవం

సాహిత్య క్షేత్రంలో అక్షరాల సాగు చేస్తున్న మిత్రులందరి కోసం ఈ పేజీ. కవితలు, వ్యాసాలు, సమీక్షలు, సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన పెద్దలను ఈ తరానికి పరిచయం చేసే రచనలు, మీ అభిప్రాయాలు ajmanjeeravam@gmail.comకు పంపగలరు.

కూనలమ్మ పదాల పూదోట సిద్దిపేట

ఆరుద్ర స్ఫూర్తితో జిల్లాలో ఇద్దరు కవులు.. నాలుగు కూనలమ్మ పదాల పుస్తకాలు

సిద్దిపేట : తెలుగు సాహిత్యంలో పద్య, గద్య విభాగాలలో అనేక ప్రక్రియలున్నాయి. పద్య విభాగంలో ఛందోబద్ధ పద్యాలు, గేయ కవితలు, వచన కవితలు, పద కవితలు చెప్పుకోదగినవి. నాడు ఆరుద్ర ప్రారంభించిన కూనలమ్మ పదాలను కొనసాగించిన వారు చాలా తక్కువ. సిద్దిపేట జిల్లాలో ఐతా చంద్రయ్య, కటుకోజ్వల ఆనందంలు ఈ ప్రక్రియలో ప్రత్యేకతను చాటుకుంటూ రెండేసి పుస్తకాలు ప్రచురించారు.

కూనలమ్మ పదాల్లో నాలుగు పాదాలుంటాయి. మొదటి మూడు పాదాలలో పది మాత్రలు, నాల్గవపాదంలో 8 మాత్రలుంటాయి. మకుటం, అంత్యప్రాస గాని ఆది ప్రాసగాని ఉండాలి. అంత్య, ఆది ప్రాసలు కనీసం రెండు పాదాలలో ఉండాలి. ఈ ప్రక్రియలో తెలుగు సాహిత్యంలో 50లోపు పుస్తకాలు వెలువడ్డాయని అంచనా. అన్ని రకాల సాహిత్యాన్ని వడపోసిన సిద్దిపేట ప్రాంతంలో ఇద్దరు కవులు ఈ ప్రక్రియలో కూడా తమ ప్రావీణ్యాన్ని చాటి చెప్పారు. కవి, రచయిత, విమర్శకుడు, అనువాదకునిగా గుర్తింపు పొందిన ఐతా చంద్రయ్య 1990లోనే చందమామ పదాలు వెలువరించారు.





ఎన్నికలలో పొత్తు
ఎన్నికలలో చిత్తు
రాజకీయం మత్తు
ఓ చందమామ

అంటూ చందమామ పదాలలో నాటి రాజకీయ, సామాజిక నేపథ్యంలో అనేక పదాలున్నాయి. తెలంగాణ మలి ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిన దశలో ఐతా చంద్రయ్య తెలంగాణ పదాలు వెలువరించారు.

తెలంగాణమానాడు
వెలుగుజిమ్మెను చూడు
విశ్వవీథుల నిండు
ఓ తెలంగాణ

అంటూ ఈ పదాలు వెలువరించారు. మలి తెలంగాణ ఉద్యమం ప్రారంభం నుంచి, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయేంత వరకు నేపథ్యంగా ఈ పదాలు హృద్యంగా ఆకట్టుకుంటాయి.


ఐతా చంద్రయ్య


కటుకోజ్వల ఆనందం



చిన్నకోడూరు మండలం చౌడారంకు చెందిన కటుకోజ్వల ఆనందం కూనలమ్మ పదాల నేపథ్యంలో రెండు పుస్తకాలు వెలువరించారు. ఈ రెండు భక్తి నేపథ్యంలో రచించినవే. శ్రీ అయ్యప్ప పదాల్లో

మర్మములు విడనాడి
ఖర్మములు నెడబాపి
ధర్మమును బోధించు

స్వామి అయ్యప్ప! అని కొనసాగుతాయి. సంతోషిమాత పదాలలో అమ్మవారి జన్మ వృత్తాంతాన్ని చాటిచెప్పారు.

పుస్తక పరిచయం



విశ్వనాదాలు

జీవితానుభవాల కవితా సంపుటి

హుస్నాబాద్, జనవరి 6: నిత్య జీవితానుభవాలను చూపుతూ వాటిలోని మంచిని ఎంచుకునే విధంగా వెలువడిన కవితల సమాహారం 'విశ్వనాదాలు'. సందేశంతో పాటే సామాజిక చైతన్యాన్ని కలిగించే సంకలనమిది. హుస్నాబాద్ పట్టణానికి చెందిన కవి, రచయిత, రిటైర్డు ఆంగ్ల ఉపాధ్యాయుడు కామారపు విశ్వనాథం దీని కర్త. 'ఎండుటాకులు ఏరుకుతినే పశువుకు పచ్చిగడ్డి దొరికిన నాడే పండుగ'... 'సముద్రపు నీరెంత సమృద్ధిగా ఉంటేనేం త్రాగడానికి తగని దైనప్పుడు' అంటూ జీవన స్థితిగతుల గురించి ప్రశ్నిస్తారాయన. విశ్వజీవన రాగాలు, అమృత వర్షిణి కవితా సంపుటాలు ఆయన ఇదివరకటి రచనలు.

ప్రతులకు : 17-103/1/1, టీచర్స్ కాలనీ, హుస్నాబాద్, జిల్లా : సిద్దిపేట
రచయిత సెల్ : 9849335230

కవిత్వం

పొరం

అక్షరాల పల్లకి బోయీలం
కలిసి గాల్లో నడుస్తున్నపుడు
బొమ్మల నిచ్చెనలేసే పొత్తు
నమ్మకం తట్టలు మోసినంతకాలం
మనంగా మారిన బస్సు ప్రయాణం
చిటికెన వేలు పట్టుకున్న
మొలకల్నే చేర్చాం ఇంటికి
మనం వనం కాలేకపోయాం
హవ్వల్ దర్జాగా గెట్లు పెట్టుకోలే

నా అక్షరాలను తాకట్టు పెట్టావు
నమ్మకం గోవర్ధనగిరి ఎత్తిన ఫోజు
కాళ్లకింది భూమి తవ్వేశావు
నాటుకున్నావు నీ కాళ్ల కింద
మోసం ధృతరాష్ట్ర కౌగిట్లో నేను
పగోనింట్ల ఇస్తరాకువు
మోపావు తలపై పాదం
గాల్లో జుట్టు ఎగరేసిన సంబరానివి
గాల్లో వేలాడుతూ నేను
గాలిబుడగ కాను పగిలిపోవడానికి

నేను అక్షరాలు నాటేసేవాన్ని
కవిత్వం పంటలు తీసేవాన్ని
కొనగోటిపై ఆత్మవిశ్వాసం
జీవమున్న వాన్ని
జీవించడం నేర్పిన వాన్ని
తుంచేశాననుకున్నావు కసితో
తలెత్తుకున్నా ఆకాశానికి
నివ్వెరపోవడం నీ వంతు
నిలదొక్కుకోవడం నా వంతు


– కొమురవెల్లి అంజయ్య
(మిత్రశత్రువుకు ప్రేమతో)

మట్టి ఆలాపనల సుజాత

పరిచయం

- **సాహితీ కుటుంబంలో నుంచి వచ్చిన కుసుమం**
- **మూడు పుస్తకాల ప్రచురణ**





ఇవ్వాళ మట్టీ
కన్నీరు పెడుతుందా?
అవును!
మనుష్యుల కాలుష్యానికి

చంద్రుని మీంచి
తెచ్చిందేదో తెలుసా!
మణిమాణిక్యాలు కాదు
కేవలం మట్టి!

ఇన్ని తళతళల పట్నాన్ని వదిలి
ప్రతి ఉదయం నా మజిలీ స్వచ్ఛమైన పల్లెకు
హమ్మయ్య!
ఇప్పుడు హాయిగా ఊపిరాడుతుంది.

నాంపల్లి సుజాత కవిత్వానికి ఇవి మచ్చుతునకలు. కోహెడ మండలం సముద్రాల పాఠశాలలో సోషల్ టీచర్‌గా పనిచేసే నాంపల్లి సుజాత సాహిత్య వాతావరణంలో పెరిగి కవయిత్రిగా రూపుదిద్దుకున్నది. తండ్రి అన్నవరం దశరథం ఉపాధ్యాయుడు, చిత్రకారుడు. అన్న అన్నవరం దేవేందర్ సాహితీ ప్రపంచంలో చిరపరిచితుడు, తమ్ముడు శ్రీనివాస్ చిత్రకారుడు. హుస్నాబాద్ మండలం పోతారంలో జన్మించిన ఆమె. నాంపల్లి రాములుతో వివాహానంతరం హైదరాబాద్‌కు మారినా, తిరిగి వృత్తి రీత్యా సిద్దిపేట జిల్లాకు మారక తప్పలేదు. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నా పల్లెటూరి మట్టి మనుషుల మధ్య ఉంటుండటంతో వారి జీవన విధానం, బాధలు, భావనలు కవిత్వంలో చోటు చేసుకుంటాయి. ఆచార్య ఎన్.గోపి ప్రభావంతో నానీల ప్రక్రియను చేపట్టారామె. 2006లో నానీల సంపుటి 'నెమలీకలు', వెలువరించింది. అందులో ముఖ్యంగా ప్రపంచీకరణ ప్రభావంతో గ్రామీణ సంస్కృతి పతనమైపోతున్న దీనదృశ్యం, తారుమారవుతున్న విలువలు, నగరీకరణ ప్రభావం మొదలైనవి చోటు చేసుకున్నాయి. 2009లో 'మట్టి నా ఆలాపన' వచన కవితా సంపుటి వెలువరించారు. అందులో ఎర్రబస్సు, ఎనగర్ర, దస్తీ మొదలైనవన్నీ గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించేవే. 2015లో తిరిగి 'మట్టి నానీలు' అనే ఏక వస్తువుతో కవిత్వం వెలువరించింది. మానవ నాగరికతకే ఆనవాళ్లయిన మట్టి పాత్రలు నేడు గత స్మృతులుగా మారిపోతున్న తీరును అందులో వెల్లడించింది. ప్లాస్టిక్ ఆక్రమించిన తీరును ఆమె కళ్లకు కడుతుంది.

మంత్రహస్తమిది
ఎన్ని కుండలో అతని చుట్టూ
ఇంట్లో మాత్రం
చిల్లి కుండ!

అంటూ సామాజిక చైతన్యాన్ని రంగరించి రచనలు చేస్తున్న సుజాత కలం నుంచి మరింత సాహిత్యం వెల్లివిరియాలని కోరుకుందాం.

– సిద్దిపేట

సమాజ హితాన్ని కాంక్షించేదే సాహిత్యం

ఇంటర్వ్యూ

డాక్టర్ చెప్పెల హరినాథశర్మ



సిద్దిపేట, జనవరి 6: సమాజ హితాన్ని కాంక్షించేదే సాహిత్యమని సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగాధిపతి చెప్పెల హరినాథశర్మ చెప్పారు. శనివారం ఆంధ్రజ్యోతికిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. కవిత్వంలో వాసి కన్నా రాసి ముఖ్యమని అన్నారు.

సాహిత్య ప్రయోజనం ఏమిటి?

సమాజ హితాన్ని కాంక్షించడమే సాహిత్య ప్రయోజనం. దేశ, కాల పరిస్థితులకు అనుగుణంగా సాహిత్య సృజన జరగాలి. కవిత, కథ, నవల ఇలా ప్రక్రియ ఏదైనా విశాల సామాజిక ప్రయోజనాలకు అనుగుణంగా ఆవిర్భవించాలి. వెయ్యేళ్ళ తెలుగు సాహిత్యంలో ఇలాంటి రచనలే చరిత్రలో నిలిచాయి.

సమకాలీన సాహిత్యం ప్రయోజనవంతంగా ఉందని భావిస్తున్నారా?

సమాజంలోని విభిన్న వర్గాల ప్రయోజనాల పరిరక్షణ ధ్యేయంగా వచ్చిన సాహిత్యం ఉద్యమస్ఫూర్తితో రావడం ఆధునిక యుగలక్షణంగా చెప్పవచ్చు. స్త్రీవాద, దళితవాద, మైనారిటీ వాద, ప్రాంతీయ అస్థిత్వవాద, జాతీయ వాద ధోరణులు ఇందుకు ఉదాహరణలు. ఆధునిక ధోరణుల్లో తెలంగాణ అస్థిత్వవాద సాహిత్యం విశేష ప్రభావం చూపింది.

పద్య, గేయ, వచన కవిత్వం.. వీటిలో ఏ ప్రక్రియ బలమైన ప్రభావాన్ని చూపిందంటారు?

ప్రక్రియ ఏదైనా అభివ్యక్తీకరణ ఎలా ఉంది? కవిత్వం పాలు ఎంత అనేదే ముఖ్యం. ఛందోబద్ధమైనదంతా కవిత్వం కాకపోవచ్చు. అదేవిధంగా అంత్యప్రాసలతోనో అనుప్రాసలతోనో వాక్యాలను విరిచో, వచనాన్ని పరిచో అదే వచన కవిత్వమనే భ్రమ కూడా మంచిది కాదు. ఈనాడు అధ్యయన శీలత తగ్గుతోంది. పర్యవసానంగా కవితా సంకలనాలు విరివిగా వస్తున్నా.. రాశి తప్ప వాసి పెరగడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.

పట్టపగలే దుకాణంలో చోరీ


దొంగతనం చేసి బైక్‌పై పారిపోతున్న దొంగలు సీసీ కెమెరాల్లో రికార్డైన దృశ్యం

చేగుంట, జనవరి 6: పట్టపగలే దుకాణపు యజమానిని దృష్టి మరల్చి నగదు దొంగిలించి ఉడాయించిన సంఘటన మండల కేంద్రమైన చేగుంటలో చోటుచేసుకుంది. చేగుంట ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం చేగుంట ప్రధాన రహదారిలో మెడికల్ దుకాణం నడుపుతున్న ఐత రామలింగంను బైక్‌పై వచ్చిన ఇద్దరు యువకులు దృష్టి మరల్చి రూ.54 వేలు ఎత్తుకెళ్లారు. గంట తర్వాత దుకాణంలో దొంగతనం జరిగిందని గమనించిన యజమానికి పోలీస్‌స్టేషన్‌లో తెలియ జేయగా సీసీ కెమరాల్లో రికార్డు అయిన దృశ్యాల ఆధారంగా ఇద్దరు దొంగలను గుర్తించి వివిధ పోలీస్‌స్టేషన్లకు సమాచారం అందించి కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపారు.

తూప్రాన్‌లో కూలిన గోడ

▸▸ కూలీకి గాయాలు


తూప్రాన్‌లో కూలిన గోడ

తూప్రాన్, జనవరి6: తూప్రాన్ పట్టణంలో ఓ పురాతన గోడ కూలి శనివారం పనులు చేస్తున్న ఓ కూలీ గాయపడ్డాడు. తూప్రాన్ పట్టణంలోని జెండా సమీపంలో ఓ పాత ఇంటికి మరమ్మతు పనులు చేస్తున్నారు. కూలీలు పనులు నిర్వహిస్తున్న సమయంలో గోడ ఒక్కసారిగా కూలిపోయింది. ఈ సంఘటనలో కూలీ పనులు చేస్తున్న తూప్రాన్‌లో నివాసముండే యాదగిరి (25) తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని 108 అంబులెన్స్ లో హాస్పిటల్‌కు తరలించారు.

'డ్రంకెన్‌డ్రైవ్'లో ఇద్దరికి జైలు, జరిమానా

చేగుంట, జనవరి 6: మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరికి జైలుశిక్షతో పాటు జరిమానా విధిస్తూ మెదక్ స్పెషల్ మొబైల్ మెజిస్ట్రేట్ తీర్పు ఇచ్చారని చేగుంట ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపారు. మండల పరిధిలోని చందాయిపేట గ్రామానికి చెందిన గౌత లక్ష్మణ్‌కు 12రోజుల జైలుశిక్ష, రూ.1000 జరిమానా, వడియారం గ్రామానికి చెందిన శ్రీనివాస్‌కు రూ.1000 జరిమానా, ఒక రోజు జైలుశిక్ష విధిస్తూ మెదక్ స్పెషల్ మొబైల్ మెజిస్ట్రేట్ అన్నపూర్ణశ్రీ తీర్పు ఇచ్చారని ఎస్‌ఐ తెలిపారు.

డొక్కు బస్సులతో పిల్లల ప్రాణాలతో చెలగాటం

- ▸▸ ఫిట్‌నెస్ లేని బస్సుల్లో పిల్లలను పాఠశాలకు చేరవేత
- ▸▸ పాఠశాల వివరాలు లేని ఎంఈవో కార్యాలయం
- ▸▸ ఆది నుంచి వివాదాస్పదంగా డాన్‌బాస్కో పాఠశాల తీరు


ప్రమాదానికి గురైె బస్సు లోపలి భాగం డొక్కు బస్సును తలపిస్తున్న దృశ్యం

కల్హేర్, జనవరి 6: నిత్యం పాఠశాలకు మూడు బస్సుల్లో పిల్లలను చేరవేస్తున్న ఒక్క బస్సు వివరాలు కూడా ఎంఈవో కార్యాలయంలో నమోదు కాలేదంటే ఆ పాఠశాల యాజమాన్యం పిల్లల ప్రాణాలతో ఎలా చెలగాటమాడుతుందో ఊహించుకోవచ్చు. ఉన్న బస్సుల నిర్వాహణ సక్రమంగా లేక పోవడం, అనుభవం లేని డ్రైవర్లు బస్సులు నడవడంతో ఆ పాఠశాలలో చదివే పిల్లల జీవితాలు గాలిలో దీపంలా మారాయి. శుక్రవారం డ్రైవర్ నిర్లక్ష్యంతో ముందు వెళ్తున్న లారీని బలంగా ఢీ కొట్టడంతో బాచేపల్లి సేయింట్ డాన్‌బాస్కో పాఠశాల విద్యార్థులు గాయపడిన విషయం విధితమే. జాతీయ రహదారి పక్కనే ఉన్న పాఠశాల భవన నిర్మాణానికి మొదట గ్రామ పంచాయతీ అనుమతి నిరాకరించింది. అయినా అధికారులను నయానో, భయానో ఒప్పించి అనుమతి పొందినప్పటికే నిత్యం జాతీయ రహదారిపై పిల్లలతో తిరిగే పాఠశాల బస్సుల ఫిట్‌నెస్ సక్రమంగా లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం ప్రమాదం జరిగిన బస్సు బ్రేకులు, స్టీరింగ్ రాడ్ ఊడిపోయాయి. అయితే బ్రేకులు లారీ ఢీ కొనడానికి ముందే ఫేయిల్ అయినాయా అనే అనుమానం వ్యక్తం అవుతుంది. 2016 సంవత్సరంలో ప్రారంభం అయిన ఈ పాఠశాలలో ఎవరైనా పిల్లల తల్లిదండ్రులు విద్యాబ్యాసం గురించి ప్రశ్నిస్తే యాజమాన్యం దురుసుగా సమాధానం ఇస్తారని వారు ఆరోపిస్తున్నారు. 30 మంది పిల్లలతో వెళ్తున్న బసు అతి జాగ్రత్తగా నడపాల్సిన డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలను పాఠశాలలకు చేరవేసే బస్సులు, డ్రైవర్లు, ఫిట్‌నెస్ పై యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం, ఈ పాఠశాలకు ఇతర చోట్ల బ్రాంచీలు కూడ ఉండడంతో బస్సులను అక్కడి నుంచి ఇక్కడికి, ఇక్కడి నుంచి అక్కడికి డొక్కు బస్సులను మార్చడం, ఒక పాఠశాల పేరున అనుమతి పొందినా ఇతర పాఠశాలకు మార్చడం వంటి చర్యలు చేస్తున్నా సంబందిత అధికారులు అటు వైపు చూడ లేదు. ఆ పాఠశాల అనుమతి బస్సుల ఫిట్‌నెస్ వంటి వివరాలు కల్హేర్ ఎమ్మార్సీలో లేక పోవడం గమనార్హం. అసలు జాతీయ రహదారి పక్కనే నిత్యం వందలాది వాహనాల మోతతో కొనసాగే ఈ పాఠశాలకు అనుమతి ఎలా ఇచ్చారో అర్థం కావడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.

పాఠశాలకు నోటీసులు జారీ చేశాం

– శంకర్, మండల విద్యాధికారి, కల్హేర్

శుక్రవారం డ్రైవర్ నిర్లక్ష్యంతో బస్సు ప్రమాదానికి గురైె విద్యార్థులు గాయాలకు గురి కావడంతో పాఠశాలకు శుక్రవారమే నోటీసులు జారీ చేశాం. ఇందులో పాఠశాల అనుమతి బస్సుల ఫిట్‌నెస్ పొందిన వివరాలు బస్సుల అనుమతి పత్రాలతో కూడిన పూర్తి సమాచారంతో కార్యాలయంలో హాజరు కావాలని పాఠశాల యాజమాన్యానికి నోటీసులు పంపించాం. ఈ వివరాలన్ని డీఈవోకు నివేదించాం. శనివారం పాఠశాల యాజమాన్యానికి సంగారెడ్డి డీఈవో విజయకుమారి కూడా నోటీసులు జారీ చేసింది.

పాత కక్షలతో భార్యాభర్తలపై దాడి

▸▸ తీవ్ర గాయాల పాలైన బాధితులు


తీవ్ర గాయాలపాలైన బాధితురాలు సంతోష

సంగారెడ్డి రూరల్, జనవరి 6: పాత కక్షలతో భార్యా భర్తలపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన సంఘటన మోమిన్‌పేట్ మండలం ఎంకేపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకున్నది. తీవ్రంగా గాయపడిన బాధితులను గ్రామస్థులు 108 అంబులెన్స్‌లో సంగారెడ్డి కేంద్ర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఎంకేపల్లి గ్రామానికి చెందిన ఈడిగి చంద్రయ్య ఈ నెల 5న రాత్రి 7 గంటల ప్రాంతంలో తమను ఫోన్‌లో దూషిస్తూ దుర్భాషలాడారని, ఎందుకు తమను దుర్భాషలాడారని వారిని ప్రశ్నించగా తన భర్త వీరన్నను, చంద్రయ్య అతడి కుమారుడు వెంకటేశ్ కర్రలతో దాడి చేసి తీవ్రంగా కొట్టారని తెలిపారు. అడ్డుకున్న తనను కూడా తలపై కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారన్నారు. అరుపులు విన్న గ్రామస్థులు వచ్చేలోగా దాడిచేసిన వారు పారిపోయారని వెల్లడించారు. గ్రామస్థులు తమను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారని వివరించారు. అమానుషంగా తమపై దాడి చేసి గాయపరిచిన నిందితులను కఠినంగా శిక్షించి తమకు న్యాయం చేయాలని బాధితులు భోరున విలపించారు. బాధితురాలి సోదరుడు శ్రీధర్‌గౌడ్ మోమిన్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

అల్లీపూర్‌లో విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

జహీరాబాద్, జనవరి 6: జహీరాబాద్ మండలం అల్లీపూర్ గ్రామ శివారులో గల సంగమేశ్వర పుట్నాల మిల్‌లో ఆపరేటర్‌గా పని చేస్తున్న అల్లర్‌స్వామి(40) శనివారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. పది సంవత్సరాల కాలంగా మృతుడు పుట్నాల మిల్‌లో మిషన్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడని పట్టణ ఎస్‌ఐ ప్రభాకర్ తెలిపారు. మృతుడు తమిళనాడులోని తిర్చి జిల్లా, షేర్వారంపట్టి గ్రామానికి చెందినవాడన్నారు. విధుల నిర్వాహణలో భాగంగా శనివారం పనులు చేస్తుండగా ఎర్తింగ్ వైరుకు అల్లర్‌స్వామి తగలడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు ఆయన తెలిపాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామన్నారు.


అల్లర్‌స్వామి మృతదేహం

ఫాంహౌజ్ నుంచి రాజస్థాన్‌వాసి అదృశ్యం!


విద్యాధర్‌సింగ్

మనోహరాబాద్ (తూప్రాన్), జనవరి 6: ఓ ఫాంహౌజ్‌లో వ్యవసాయ పనులు చూసుకుంటున్న రాజస్థాన్ వాసి అకస్మాత్తుగా అదృశ్యమయ్యాడు. ఫాంహౌజ్‌లోగానీ, స్వగ్రామంలోగానీ ఆచూకీ లభించడంలేదు. ఈ సంఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం జీడిపల్లిలో చోటుచేసుకుంది. మనోహరాబాద్ పోలీసులు శనివారం వ్యక్తి అదృశ్యం కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ వరప్రసాద్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాజస్థాన్ రాష్ట్రంలోని జున్‌జును జిల్లా బుగాల హన్‌మాన్ జికిధనికి చెందిన విద్యాధర్‌సింగ్ (54) మనోహరాబాద్ మండలం జీడిపల్లి శివారులోని తారాచంద్ ఫాంహౌజ్‌లో పనిచేస్తున్నాడు. ఫాంహౌజ్‌లో పనిచేస్తున్న విద్యాధర్‌సింగ్ గత నెల 25 నుంచి కనిపించకపోగా, అతడికి సంబంధించిన సామగ్రి సైతం కనిపించడంలేదు. విద్యాధర్‌సింగ్ కోసం రాజస్థాన్‌లో విచారించగా ఆచూకి లభించలేదు. ఈమేరకు శనివారం విద్యాధర్‌సింగ్ కనిపించడంలేదని అల్లుడు పవన్‌కుమార్ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వరప్రసాద్ వివరించారు.

పటాన్‌చెరు పరిశ్రమలో అగ్నిప్రమాదం

▸▸ రూ.5 లక్షల ఆస్తి బుగ్గిపాలు

పటాన్‌చెరు, జనవరి 6: పటాన్‌చెరు పారిశ్రామిక వాడలోని స్పిడ్జింగ్ స్టీల్ పరిశ్రమలో శనివారం రాత్రి అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పారిశ్రామిక వాడలోని పాత ఈఎస్‌ఐ డిస్పెన్సరీ వద్ద ఉన్న స్పిడ్జింగ్ స్టీల్ పరిశ్రమలో రాత్రి 8గంటల ప్రాంతంలో చిన్నపాటి మంటలు చెలరేగాయి. అక్కడే ఉన్న పరిశ్రమ సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నం చేసి విఫలమయ్యారు. ఇంతరలో భారీ ఎత్తున మంటలు వ్యాపించాయి. పరిశ్రమలోని మిషన్లతో పాటు, ముడిసరుకు దగ్ధమైంది. మంటలు ఎగసిపడటం ప్రారంభమయ్యాయి. పటాన్‌చెరు ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకుని మంటలను ఆదుపులోకి తెచ్చారు. కాగా షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించాయని పరిశ్రమ యాజమాన్యం తెలిపింది. ఈ ప్రమాదంలో సుమారు ఐదు లక్షల రూపాయల విలువైన ఆస్తి నష్టం వాటిల్లింది. ప్రమాదంలో పరిశ్రమ కార్మికులు, సిబ్బంది ఎవరూ గాయపడలేదు.


పటాన్‌చెరులో అగ్నికి ఆహుతి అవుతున్న పరిశ్రమ

చేగుంటలో గుట్కాలు, తంబాకు ప్యాకెట్లు స్వాధీనం


నిందితుడు, స్వాధీనం చేసుకున్న గుట్కాప్యాకెట్లతో ఎస్‌ఐ, సిబ్బంది

చేగుంట, జనవరి 6: అక్రమంగా గుట్కా, తంబాకు ప్యాకెట్లను కలిగి ఉన్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండుకు పంపుతున్నట్లు చేగుంట ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపారు. మండలకేంద్రమైన చేగుంటలోని ఓ పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులకు అమ్మడానికి తీసుకెళ్తున్న 1950 గుట్కా, తంబాకు ప్యాకెట్లను, నిందితుడు లక్ష్మీకాంత్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

జననేతకు జన్మదిన శుభాకాంక్షలు

రాజకీయ జన్మనిచ్చింది సీఎం కేసీఆర్

- ఏడుపాయల్లో ఉపసభాపతి పుట్టినరోజు వేడుకలు
- సఫాయి కార్మికులకు దుప్పట్ల పంపిణీ



సఫాయి కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

పాపన్నపేట, జనవరి 6: జన్మనిచ్చింది తల్లిదండ్రులైతే రాజకీయ జన్మను ఇచ్చింది సీఎం కేసీఆర్ అని మెదక్ ఎమ్మెల్యే, ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. పుట్టినరోజు సందర్భంగా ఏడుపాయల్లో తన భర్త దేవేందర్‌రెడ్డితో కలిసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఏడుపాయల చైర్మన్ పట్లోళ్ల విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఆమె కేకును కట్ చేశారు. అనంతరం ఏడుపాయల్లో పనిచేస్తున్న సపాయ కార్మికులకు, యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ దంపతులు పవిత్ర, దుర్గయ్య, ఏడుపాయల చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి దంపతులు, డైరెక్టర్లు, స్థానిక నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

దుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు

పుట్టినరోజు సందర్భంగా ఏడుపాయలకు వచ్చిన ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులకు పూజారులు పూర్ణకుంభంతో స్వాగతించి అమ్మవారి సన్నిధికి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పవిత్రదుర్గయ్య, వైఎస్ ఎంపీపీ విష్ణువర్ధన్‌రెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్లు మల్లికార్జున్‌గౌడ్, అశోక్, ఏడుపాయల డైరెక్టర్ చంద్రయ్య, శ్రీధర్, నారాయణ, నాగప్ప, సంగప్ప, మండల నాయకులు గురుమూర్తిగౌడ్, బాబాగౌడ్, కిష్టాగౌడ్, రాంరెడ్డి, వెంకటరాములున్నారు.

శుభాకాంక్షలు తెలిపిన ఎలక్షన్‌రెడ్డి, నర్సారెడ్డి

తూప్రాన్, జనవరి 6: డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ జన్మదినం సందర్భంగా శనివారం ఆర్డీసీ చైర్మన్ తూంకుంట నర్సారెడ్డి, తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి ఆమె నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తూప్రాన్ ఫాక్స్ చైర్మన్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కావేరిగారి వెంకట్‌రెడ్డి ఉన్నారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న నర్సారెడ్డి, ఎలక్షన్‌రెడ్డి

- వాడవాడలా పుట్టిన రోజు వేడుకలు
- భారీగా కేకుల కట్టింగ్.. కోలాహలంగా మారిన పట్టణం
- సంబరాల నడుమ ఉపసభాపతి జన్మదిన వేడుకలు



రాందాస్ చౌరస్తా వద్ద పుట్టిన రోజు వేడుకలు

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 6: నియోజకవర్గ ఎమ్మెల్యే, ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా జరిగాయి. ఎక్కడ చూసినా జన్మదిన సందర్భంగా కేకులను కట్ చేస్తూ రోజంతా గడిపారు. శనివారం ఉపసభాపతి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక క్యాంపు కార్యాలయంలో భారీ కేకును కట్ చేయగా భర్త దేవేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, వైస్‌చైర్మన్ రాగిఅశోక్‌లు స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గానికి చెందిన అన్ని శాఖల అధికారులు అక్కడికి చేరుకొని ఉపసభాపతికి శాలువాలు, పూలమాలలతో శుభాకాంక్షలు చెప్పారు. జాయింట్ కలెక్టర్ నగేష్, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌రావులతో పాటు అధికారులు ఉపసభాపతిని సన్మానించారు. వీరితో పాటు పాపన్నపేట, చిన్నశంకరంపేట, మెదక్ మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు ఉపసభాపతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మార్కెట్‌కమిటీ, వాసుమోటార్స్, ఆటోనగర్, పాతబస్టాండ్, 4వ వార్డులో ముదిరాజ్‌భవన్, 3వ వార్డులో జ్యోతి అంబేద్కర్‌భవన్, డాన్‌బాస్కో పాఠశాల, బాలికల హాస్టల్, హోటల్ చంద్రభవన్, హోటల్ వికార్, చర్చి, ఒకటో వార్డులలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఉపసభాపతి పాల్గొన్నారు. 3వ వార్డులో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పూలవర్షం కురిపించారు.

నన్ను గెలిపించినందుకు రుణపడిఉంటా..

ఈ ప్రాంత ప్రజలు నన్ను గెలిపించినందుకు జన్మతం రుణపడి ఉంటానని ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. రాందాస్ చౌరస్తాలో కౌన్సిలర్ అరునార్తి వెంకటరమణ ఏర్పాటు చేసిన కేకును కట్ చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. తనను ఈ ప్రాంత ప్రజలు ఆడబిడ్డలా ఆశీర్వదించారని, మీ ఆకాంక్షల మేరకు అభివృద్ధి చేస్తానన్నారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో జిల్లాను సాధించడం జరిగిందన్నారు. ఉద్యమంలో కూడా ప్రజల సహకారం మరిచిపోలేనిదని గుర్తుచేశారు. జిల్లా కేంద్రం హంగులు మార్చేందుకే పట్టణ రహదారి విస్తరణ, శాశ్వత మంచినీటి పథకం వంటి పనులు పూర్తితి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్ తరాలకు జిల్లా కేంద్రం ఉపయోగపడేలా అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. నన్ను ఆశీర్వదిస్తున్న మీకు శిరస్సువంచి నమస్కరిస్తున్న అని అన్నారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ లావణ్యారెడ్డి, ఉపాధ్యక్షురాలు కొట్టాల విశ్వం, ఎంపీపీ లక్ష్మీకిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, వైస్‌చైర్మన్ రాగి అశోక్, కమిషనర్ ప్రసాద్‌రావు, నాయకులు, కౌన్సిలర్లు గాయిత్రి, ఆరేళ్ళ గాయిత్రి, విజయలక్ష్మి, చంద్రకళ, మేడి మధుసూదన్‌రావు, జ్యోతి, గడ్డమీది యశోద, అరవింద్‌గౌడ్, క్రిష్ణాగౌడ్, సలాం, ఆర్‌కె శ్రీనివాస్, గంగాధర్, హమీద్, మాయ మల్లేషం, జీవన్‌రావు, అరునార్తి వెంకటరమణ, ఫాజిల్, ముజీబ్, సాదిక్ తదితరులున్నారు.

ఖాజాపూర్‌లో, చిన్నశంకరంపేటలో



చిన్నశంకరంపేటలో చిన్నారులకు కేక్ తినిపిస్తున్న డిప్యూటీస్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట, జనవరి 6: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో నిర్వహించిన పద్మాదేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో ఎంపీపీ కృపావతి, వైస్ ఎంపీపీ తిగుళ్ల బుజ్జి, టీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు పట్లోరి రాజు, ఏఎంసీ చైర్మన్ నరేందర్, సర్పంచ్‌లు రంగారావు, సాన సత్యనారాయణ, నాగరాజు, రమేష్‌గౌడ్, పెద్ద రమేశ్‌గౌడ్, లక్ష్మాగౌడ్, కుమార్‌గౌడ్, యేమ శ్రీను, దర్జి శివుడు, యాదవరావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో

నర్సాపూర్, జనవరి 6: డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి పుట్టిన రోజు పురస్కరించుకొని శనివారం నాడు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రాజమణి, టీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మురళీధర్‌యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని పద్మాదేవేందర్‌రెడ్డి స్వగృహానికి వెళ్లి దంపతులను శాలువాతో సత్కరించి స్వీట్లు పంచి పద్మాదేవేందర్‌రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట టీఆర్ఎస్ నాయకులు భిక్షపతి, నగేశ్, సురేశ్‌గౌడ్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న జడ్పీ చైర్‌పర్సన్ రాజమణిమురళీధర్‌యాదవ్ దంపతులు

'అయ్యప్ప ఆలయ అభివృద్ధికి సహకరించాలి'

రామాయంపేట: పట్టణంలోని అయ్యప్ప ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు భక్తులు సహకరించాలని డిప్యూటీస్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి రామాయంపేట చేరుకున్న ఆమె ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన డైనింగ్‌హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మారెడ్డి మాట్లాడుతూ చక్కటి విశాల వాతావరణంలో అయ్యప్ప ఆలయం నిర్మితమైందన్నారు. బైపాస్, పట్టణానికి ఆనుకొని ఉన్నందున భక్తుల రద్దీ కూడా బాగానే ఉంటుందన్నారు. అందువల్ల ఇక్కడ మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనులు జరగాల్సి ఉందన్నారు.

పద్మారెడ్డికి పూర్ణకుంభ స్వాగతం..

ఆలయానికి చేరుకున్న పద్మారెడ్డికి గురుస్వాములు పల్లె జితేందర్‌గౌడ్, జికే, కామునిశంకరయ్యలు ఘనంగా సత్కరించారు. అనంతరం పూజారులు పూర్ణకుంభ స్వాగతంతో ఆమెను ఆలయానికి ఆహ్వానించడం జరిగింది.



డైనింగ్‌హాల్‌ను ప్రారంభిస్తున్న పద్మాదేవేందర్ రెడ్డి

ఈ సందర్భంగా పద్మారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్మారెడ్డి జన్మదినం సందర్భంగా చేరుకున్న ప్రత్యేక పూజారులు ఆమెను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపీపీ పుట్టి విజయలక్ష్మి, జడ్పీటీసీ బిజ్జ విజయలక్ష్మి, పేట సర్పంచ్ ప్రభావతి, నాయకులు పుట్టి యాదగిరి, సరాఫ్ యాదగిరి, దెమె యాదగిరి, ఐలయ్య, నర్సారెడ్డి, సంజీవరెడ్డి ఉన్నారు.

తొలిరోజు బిర్యానీ అంతంతే

- శనివారం స్పెషల్ రుచిచూడని మెజార్టీ విద్యార్థులు
- సగం పాఠశాలలో కూడా మధ్యాహ్న భోజనంలో కానరాని వెజ్ బిర్యానీ

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట, జనవరి6 : ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనంలో మార్పులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. మెనూలో మార్పులతోపాటు సన్నబియ్యంతో భోజనం అందిస్తున్న విషయం తెలిసిందే. కాగా ప్రతి శనివారం నాణ్యమైన వెజ్ (కూరగాయలు కలిపిన) బిర్యాణీని విద్యార్థులకు వడ్డించాలని తాజాగా ఆదేశాలు జారీ చేశారు. వీటిని జిల్లాలో మొక్కుబడిగా పాటించారు.

జిల్లాలోని 974 ప్రభుత్వ పాఠశాలల్లో 85,313 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరంతా ప్రతి రోజూ మధ్యాహ్న సమయంలో పాఠశాలలోనే భోజనం చేస్తుంటారు. ప్రభుత్వ మెనూ ప్రకారం సన్నబియ్యంతో భోజనం వడ్డిస్తున్నారు. సోమ, బుధ, శుక్రవారాల్లో ఉడకబెట్టిన కోడిగుడ్డును కూడా అందిస్తున్నారు. ఈ రోజుల్లో పప్పు, చారు ఉంటుంది. మంగళ, గురు, శనివారాల్లో కూరగాయలు, చారుతో భోజనం పెడుతున్నారు.



శేరిపల్లిలో పరిశీలిస్తున్న ఎంఈవో రాములు, ములుగు మండలంలోని పాఠశాలలో కానరాని వెజ్ బిర్యానీ

శనివారం స్పెషల్

కాగా ప్రతి శనివారమూ మధ్యాహ్న భోజనంలో వెజ్ బిర్యానీని అందించాలని తాజాగా విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాలను అన్ని జిల్లాల విద్యాధికారులకు చేరవేశారు. రానున్న శనివారం అంటే జనవరి 6 నుంచే పాఠశాలల్లో పకడ్బందీగా అమలు చేయాలని సూచనలు చేశారు. బిర్యానీకి తోడుగా ఏదైనా ఒక కూర లేదా చారును కూడా వండాలని పేర్కొన్నారు. దీనికి సంబంధించి స్పష్టంగా ఉత్తర్వులను జారీ చేశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని దేశవాళీకి సంబంధించిన పప్పులు, కూరగాయలు, ఆలుతో ఈ బిర్యాణీని సిద్ధం చేయాలని పేర్కొన్నారు. వారంలో ఒకటి లేదా రెండు రోజులు పెట్టినా పర్వాలేదని, అయితే శనివారం మాత్రం కచ్చితంగా ఉండాలని సూచించారు.

విద్యార్థుల్లో నిరుత్సాహం

శనివారం రోజు వెజ్ బిర్యాణీని వడ్డించనున్నారని పత్రికలు, ఛానళ్లలో చూసిన విద్యార్థులకు తొలిరోజే నిరాశే ఎదురైంది. కొన్ని చోట్ల మినహా మిగతా చోట్ల తెల్ల అన్నం, కూర, చారు కనిపించింది. కొన్ని పాఠశాలల్లో కూరగాయలు, ఆలు, ఇతర ముడిపదార్థాలతో అద్భుతంగా వెజ్ బిర్యాణీని సిద్ధం చేశారు. మరికొన్ని పాఠశాలల్లో ఉడుకుతున్న బియ్యంలోనే నాలుగు ఆలుగడ్డ ముక్కలు, పది పర్చిమిర్చి ముక్కలు, రెండు క్యారెట్ ముక్కలు వేసి

ఇలపై ఇంద్రధనస్సులు



ముత్యాల ముగ్గుల పోటీలో రంగవల్లిని అందంగా ముస్తాబు చేస్తున్న మహిళ

- ఆకట్టుకున్న ముత్యాల ముగ్గులు
- అందమైన రంగవల్లులతో అలరించిన మహిళలు, విద్యార్థినులు
- ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీలకు విశేష స్పందన
- ప్రథమ విజేత రామాయంపేటకు చెందిన అవంతి ఎంపిక

మెదక్ అర్బన్/రూరల్, జనవరి 6: తెలుగు సంస్కృతి, సంప్రదాయాన్ని పరిరక్షణకు ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ ఆధ్వర్యంలో టాటా జెమిని టీ, ముత్యాల ముగ్గుల పోటీలు, టేస్టు పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు సౌజన్యంతో మెదక్ పట్టణంలోని వెంకట్రావ్‌నగర్ కాలనీలోని సిద్ధార్థ్ మోడల్ హైస్కూల్ ప్రాంగణంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో పాల్గొనేందుకు మెదక్‌తో పాటు రామాయంపేట, చిన్నశంకరంపేట, అబులాపూర్, అన్నారం తదితర ప్రాంతాల నుంచి 80 మందికి పైగా మహిళలు తరలివచ్చి పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా, సంక్రాంతి విశిష్టతను చాటి చెప్పేలా మహిళలు వేసిన రంగవల్లులు అవనిపై హరివిల్లులు తలపించాయి. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన పోటీలు.. 2గంటలపాటు మహిళలు అందమైన రంగవల్లులను వేసి తమ ప్రతిభను చాటారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

ముత్యాల ముగ్గుల పోటీల్లో ప్రథమ విజేతగా రామాయాంపేటకు చెందిన అవంతి ఎంపికయ్యారు. ఆమె రూ.5వేల నగదు బహుమతిని అందుకున్నారు. మెదక్‌కు చెందిన సౌమ్య ద్వితీయ స్థానంలో నిలిచి రూ.3వేలు, శ్వేత మూడో స్థానంలో నిలిచి రూ.2వేల నగదును అందుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాయింట్ కలెక్టర్ నగేశ్, ఆర్డీవో నగేశ్, డీఎఫ్‌వో పద్మజారాణి హాజరై విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. స్పాన్సర్‌గా సిద్ధార్థ్ మోడల్ హైస్కూల్ అధినేత కె. శ్రీనివాస్‌చౌదరి, సంధ్యారాణి, న్యాయనిర్ణేతలుగా పద్మావతి, కల్యాణి, వ్యాఖ్యతగా వైద్య శ్రీనివాస్‌శర్మ వ్యవహరించారు. కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి జిల్లా ప్రతినిధి పరుశురాం, పీసీ ఇన్‌చార్జి హరినాథ్, ఏడీవీటీ ఇన్‌చార్జి శేఖర్‌గౌడ్, విలేకరులు వీరేశ్, గోపాల్‌గౌడ్, శ్రీనివాస్, శ్యాంమనోహర్, రమేశ్, రవికుమార్, గోవింద్, విశ్రాంత ఉద్యోగులు మంగశంకర్‌గౌడ్, సర్క్యులేషన్ ఇన్‌చార్జి సంగమేశ్వర్, సిద్ధార్థ్ వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్‌చౌదరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కన్సోలేషన్ బహుమతులు

స్వప్న, కీర్తి, శిరీష, స్రవంతి, ధనలక్ష్మి, స్వప్నారెడ్డి, ఎం.కీర్తి, మహేశ్వరి, లత, హేమ, రోషిణి, శిరీష, ప్రసన్న, మౌనిక, వీణ, కావేరి, స్వర్ణలత, కవిత, మాలతి, జ్యోతి, శిరీష, వినీల, నవనీత, భాగ్యరేఖ, సంధ్య, కల్యాణి, గిరిజ ప్రియ, శివరంజిని, రేఖ, గాయత్రి, మమత, సుమలత, శలీ, సరిత, రాణి, పుష్పలత, మాధవి, విజయలక్ష్మి, మహేశ్వరి, సంతోషికుమార్, స్వరూప, ప్రశాంత తదితరులు కన్సోలేషన్ బహుమతులను అందుకున్నారు.

నయనానందకరం ముగ్గుల పోటీలు



సంస్కృతి, సంప్రదాయాలకు మన దేశం నిలయం. సంప్రదాయ పద్ధతుల్లోనే ఆరోగ్య మెలకువలు దాగున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉదయాన్నే ఇంటి ముంగిట రంగు రంగుల ముగ్గులు వేస్తారు. పట్టణ వాతావరణం... వాకిల్లు లేని ఇళ్ల నిర్మాణాలతో మహిళలకు ముగ్గులు వేసే అవకాశం లేకుండా పోతున్నది. ఇలాంటి సమయంలో ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ ముగ్గుల పోటీలు నిర్వహించడం ప్రశంసనీయం. సంక్రాంతి పండగకు ముఖ్య పట్టణాల్లో పోటీలు నిర్వహించి మహిళలను నగదు, బహుతులతో ప్రొత్సహించడం హర్షణీయం. ఈ పోటీలను చూస్తే సంక్రాంతి పండుగ ఈ రోజేనేమోనని అనిపించింది.

– నగేశ్, జాయింట్ కలెక్టర్

హరివిల్లు విరిసినట్టుంది



మహిళలు ముగ్గులు చూస్తే రంగుల హరివిల్లు భూమిపైకి వచ్చినట్లుంది. ఆంధ్రజ్యోతి మంచి కార్యక్రమం చేపట్టింది. సంప్రదాయాలను కాపాడేందుకు అందరూ కృషిచేయాలి. మహిళలు ఉత్సహంగా పాల్గొనడం మంచి పరిణామం.

– నగేశ్, ఆర్డీవో, మెదక్



ముగ్గుల పోటీలో పాల్గొనేందుకు పేర్లను నమోదు చేయించుకుంటున్న మహిళలు

చిన్నప్పటి ముగ్గులు గుర్తొచ్చాయి



ఇక్కడి ముగ్గులను చూస్తేంటే నా చిన్నతనంలో వేసినవి గుర్తొచ్చాయి. ఉద్యోగంలో చేరిన తర్వాత ముగ్గులను పూర్తిగా మరిచిపోయాను. ముత్యాల పోటీల్లో ఇంతమంది మహిళలు వేసిన అందమైన ముగ్గులను చూస్తుంటే సంతోషం కలిగింది. మన సంస్కృతి సంప్రదాయల పరిరక్షణకు, మహిళల ప్రోత్సాహానికి ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ చేస్తున్న కృషి ప్రశంనీయం.

– పద్మజా రాణి, డీఎఫ్‌వో, మెదక్

ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ కృషి భేష్



పూర్వీకులు మనకు మంచి సంస్కృతిని, సంపదలను అందించారు. వాటిని కాపాడి భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిది. ఇప్పుడు ఇళ్ల ముంగిట ముగ్గులను వెతకాల్సి వస్తున్నది. సంప్రదాయాలను కాపాడేందుకు ఆంధ్రజ్యోతి చేస్తున్న కృషి అమోఘం. రంగుల హరివిల్లుకు మా స్కూల్ వేదికవడం సంతోషంగా ఉంది.

– శ్రీనివాస్ చౌదరి, అధినేత,
సిద్ధార్థ్ విద్యాసంస్థలు

సంస్కృతిని మరచిపోవద్దు



అందమైన రంగవల్లులను చూస్తుంటే గర్వంగా ఉంది. పాశ్చత్య సంస్కృతి వైపు పోకుండా పూర్వీకులు మన ఆరోగ్యకర సంస్కృతి, సంప్రదాయాలను అందించారు. వాటిని భవిష్యత్ తరాలకు అందించాలి. ముగ్గుల పోటీలకు వస్తున్న స్పందన చూస్తే చాలా ఆనందంగా ఉంది. ప్రతి ఒక్కరు దేశ గొప్పతనాన్ని గౌరవిస్తూ నడుచుకోవాలి.

– సంధ్యారాణి, ప్రిన్సిపాల్,
సిద్ధార్థ్ స్కూల్

పోటీలో పాల్గొనడమే విజయం



ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న అందరి ముగ్గులు బాగున్నాయి. ఒకదాన్ని మంచి మరొకటి ఉండడంతో దేన్ని ఎంపిక చేయాలనేది క్లిష్టంగా మారింది. గతంలో కంటే ఈసారి ముగ్గులు పోటాపోటీగా వేశారు. గెలుపోటములు ముఖ్యం కాదు. పోటీల్లో పాల్గొనడమే విజయంగా భావించాలి. బహుమతి రాలేదని భాదపడకుండా మున్ముందు మరింత ఆకర్షనీయంగా వేసేందుకు ప్రయత్నం చేయాలి.

– పద్మావతి, న్యాయనిర్ణేత

ముత్యాల ముగ్గులపై విజేతల స్పందన

మెదక్ అర్బన్, జనవరి 6: ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ ఆధ్వర్యంలోని ముగ్గుల పోటీలు మహిళలకు ఎంతో ప్రోత్సాహనిస్తున్నాయని విజేతలు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చిన విజేతలు తమ సంతోషాన్ని ఆంధ్రజ్యోతితో పంచుకున్నారు.

చాలా సంతోషంగా ఉంది



మొదటి బహుమతి రావడం చాలా సంతోషంగా ఉంది. రాష్ట్ర స్థాయిలో బహుమతి సాధిస్తాననే నమ్మకం కలిగింది. ఇలాంటి ముగ్గుల పోటీలు నిర్వహించి మాలాంటి వారిని ప్రోత్సహిస్తున్న ఆంధ్రజ్యోతి-ఏబీఎన్‌కు కృతజ్ఞతలు.

– అవంతి, ప్రథమ విజేత,
రామాయంపేట

ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు



ముగ్గుల పోటీతో మహిళలను ప్రోత్సహిస్తున్న ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు. కష్టపడి ముగ్గువేశాను. ప్రథమ బహుమతి వస్తుందనుకున్నా. రెండో బహుమతి వచ్చింది. అయినా నిరుత్సాహపడను. వచ్చే మళ్లీ ఏడాది నిర్వహించే పోటీల్లో పాల్గొని మొదటి బహుమతిని సాధిస్తా.

– సౌమ్య, ద్వితీయ విజేత, మెదక్

ఐదేళ్లుగా పాల్గొంటున్నాను



ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉంది. మహిళలను ప్రోత్సహిస్తున్నందుకు కృతజ్ఞతలు. ఐదేళ్ల నుంచి పోటీల్లో పాల్గొంటున్నాను. ప్రథమ బహుమతి వస్తుందనుకున్నా. కానీ తృతీయ బహుమతి వచ్చింది. రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించాలని ఉంది.

– శ్వేత, తృతీయ విజేత, మెదక్

'కాకతీయ' నాలుగో విడత నిధులొచ్చాయ్

- సిద్దిపేట జిల్లాలో 167 చెరువులకు రూ. 35.60కోట్లు విడుదల
- రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు



సిద్దిపేట కల్చరల్, జనవరి6: సిద్దిపేట జిల్లాలో మిషన్ కాకతీయ నాల్గో దశ పనులకు రూ.35.60 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు మంత్రి హరీశ్‌రావు శనివారం తెలిపారు. దీనికి సంబంధించిన పరిపాలన అనుమతులకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని సిద్దిపేట (రూరల్, అర్బన్) మండలంలో 30 చెరువులకు రూ.6.52 కోట్లు, నంగునూరు మండలంలో 11 చెరువులకు రూ.1.83 కోట్లు, చిన్నకోడూరు మండలంలో 8 చెరువులకు రూ.3.02 కోట్లు, బెజ్జంకి మండలంలో 25 చెరువులకు రూ.4.36 కోట్లు, హుస్నాబాద్ నియోజకవర్గంలోని 29 చెరువులకు రూ.7.84 కోట్లు, దుబ్బాక నియోజకవర్గంలోని 36 చెరువులకు రూ. 6.26 కోట్లు, చేర్యాల, మద్దూరు మండలంలోని 28 చెరువులకు రూ.5.74 కోట్లు మంజూరయ్యాయన్నారు. త్వరలోనే టెండర్లు ప్రక్రియ కూడా పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

టీవీ కనెక్షన్ కట్ చేయాలి: డీఈవో

సిద్దిపేట రూరల్ : పదో తరగతి చదువుతున్న విద్యార్థులంతా ఇంట్లో టీవీ కనెక్షన్ కట్ చేయాలని డీఈవో విజయ లక్ష్మి సూచించారు. శనివారం రాత్రి సిద్దిపేట మండలం తడ్కపల్లి గ్రామంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల ఇళ్లను సందర్శించి పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. అందరి కృషితోనే పిల్లలు ఉన్నత స్థాయిలో స్థిరపడుతారన్నారు. గ్రామంలోని విద్యార్థులు సరోజన, కల్యాణి, సాయికృష్ణ ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులకు దండం పెట్టి చదివించాలని కోరారు.

గజ్వేల్ ఆసుపత్రిని పరిశీలించిన ఎంపీ

గజ్వేల్, జనవరి 6 : గజ్వేల్ పట్టణంలోని వంద పడకల ఆసుపత్రిని శనివారం ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పరిశీలించారు. ఆసుపత్రిలోని పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఆయన వెంట హౌసింగ్ కార్పొరేషన్ భూంరెడ్డి, జీపీఎస్పీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, వైస్‌చైర్‌పర్సన్ అరుణ, సీనియర్ నాయకులు డాక్టర్ యాదవరెడ్డి తదితరులున్నారు.



ఆసుపత్రిని పరిశీలిస్తున్న కేపీఆర్

మెదక్
• మెదక్ • పాపన్నపేట • రామాయంపేట • చిన్నశంకరంపేట • హవేళీఘనపూర్

సేంద్రియ ఎరువులతో వరిసాగు

- వారానికి రెండు తడుల నీటితో పంట సాగు
- రాంపూర్‌లో ప్రయోగాత్మకంగా సేంద్రియ వ్యవసాయం

అల్లాదుర్గం, జనవరి 6 : వర్షాభావ పరిస్థితులతో రోజు రోజుకు అడుగంటుతున్న భూగర్భ జలాల నుంచి అధిగమిస్తూ వరిసాగు కోసం సేంద్రియ వ్యవసాయం సాగుపై ముందుకు సాగాడు అల్లాదుర్గం మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన రఘురాంరెడ్డి అనే రైతు. వ్యవసాయశాఖ అధికారుల ప్రోత్సాహం, రైతు ఉత్సాహంతో యాసంగిలో వరిసాగుకు సమాయత్తమయ్యాడు ఈ రైతు. ప్రయోగాత్మకంగా ఈ గ్రామంలో ఈ విధానంతో పంటను సాగు చేయించి రానున్న రోజులలో రైతులను ప్రోత్సహిస్తూ మండలంలో మరిన్ని గ్రామాలలో సేంద్రియ వ్యవసాయంపై ఆసక్తి చూపేలా వ్యవసాయశాఖ అధికారిణి నాగమణి కృషి చేస్తున్నారు. ఈ విధానంలో రైతులు పంటలను సాగుచేస్తే నీటిని ఆదా చేయడమే కాకుండా ఖర్చు కూడా తగ్గించి అధిక లాభాలు గడించడం, ఈ ధాన్యంతో ప్రజల ఆరోగ్యం దెబ్బతినకుండా సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉంటాడన్న సదుద్దేశంతో ఈ రైతుకు ప్రోత్సాహాన్ని అందిస్తూ కృషి చేస్తున్నారు. ప్రస్తుతం సాగుచేస్తున్న వరి పంట సాగులో నిత్యం నీటిని అందిస్తుండటం, వ్యవసాయ బోర్లలో నీరు అడుగంటిపోయి పలుప్రాంతాలలో ఎండుమొఖం పడుతుండటం లాంటివి జరుగుతుంటాయని అలాంటి దుస్థితిలో ఈ సేంద్రియ వ్యవసాయంతో రైతులకు ఎంతోమేలు చేకూరుతుందని వ్యవసాయశాఖ అధికారులు వివరిస్తున్నారు. కృత్రిమ ఎరువుల జోలికి వెళ్లకుండా, జీవామృతం (ఆవుపేడ, గోమూత్రం, సున్నం పిండి, నీటి)న్ని వినియోగిస్తూ పంటను సాగు చేయవచ్చునని అధికారులు వివరిస్తున్నారు. పంటల దిగుబడి కోసం రైతులు వారిస్టానుసారంగా కృత్రిమ ఎరువులను వినియోగించటంతో భూమిలో సారవంతం తగ్గిపోయి రానున్న రోజులలో పంటల సాగుకు ఈ భూమి అనుకూలించకపోవడం లాంటివి జరుగుతాయని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సేంద్రియ ఎరువుతో పంటలను సాగు చేసేందుకు రైతులను అవగాహన కల్పిస్తూ ఉత్సాహాన్ని అందిస్తున్నామని, రాంపూర్ గ్రామంలో సాగుచేస్తున్న ఈ వరిపంటపై ప్రత్యేకదృష్టి పెట్టి రెండు రోజులకు ఒకసారి ఈ వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలిస్తున్న రైతుకు సలహాలు సూచనలు అందిస్తున్నట్లు అధికారులు వివరించారు.



రాంపూర్ గ్రామంలో సేంద్రియ ఎరువులతో వరి సాగుచేస్తున్న దృశ్యం, వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖాధికారులు

జాతీయ రహదారిపై నిఘా నేత్రాలు



ముస్లాపూర్ గ్రామ శివారులోని జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన సీసీ కెమెరా

అల్లాదుర్గం, జనవరి 6 : నేరాలను నివారించేందుకు ప్రభుత్వం రహదారులపై నిఘా నేత్రాలను ఏర్పాటు చేసింది. దోపీడీలకు, ఇతరత్రా నేరాలకు పాల్పడిన దుండగులు ఇతర ప్రాంతాలకు పారిపోయినా ఈ డేగకన్ను నుంచి తప్పించుకోలేరన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఇందులోభాగంగా అల్లాదుర్గం మండలంలోని ముస్లాపూర్ గ్రామ శివారులో గల 161వ జాతీయ రహదారి పై ఏర్పాటుచేసిన ఈ సీసీ కెమెరాపై ప్రతిఒక్కరి దృష్టి పడింది. శాంతిభద్రతల పరిరక్షణకు స్థానిక పోలీసులు నిర్వహిస్తున్న పెట్రోలింగ్, మరోవైపు ఈ సీసీ కెమెరాలతో నేరాలను అదుపుచేసేందుకుగాను, రోడ్డుప్రమాదాల నివారణకుగాను ఇవి ఎంతో దోహదపడుతుందని మండల ప్రజలు చర్చిస్తున్నారు.

'ప్రైవేటు పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి'

రేగోడు, జనవరి 6 : విద్యార్థులను ఒత్తిడిచేస్తూ ఆత్మహత్యలకు కారణమౌతున్న ప్రైవేటు విద్యాసంస్థల గుర్తింపు రద్దుచేసి చర్యలు తీసుకోవాలని రేగోడు ఏబీవీపీ కన్వీనర్ తుల్జారం శనివారం అన్నారు. చైతన్య, నారాయణస్కూల్ యాజమాన్యాలపై కేసులు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ బాధ్యులు నరేందర్, ప్రవీణ్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

పేట కురుమ సంఘం కార్యవర్గం ఎన్నిక

పెద్దశంకరంపేట, జనవరి 6 : పెద్దశంకరంపేట మండల కురుమ సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా నక్క రోశయ్య, గౌరవ అధ్యక్షుడుగా మల్గొండ చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడుగా సాయిలు, ప్రధాన కార్యదర్శిగా మల్లేశం, కోశాధికారిగా బేతయ్య, సంయుక్త కార్యదర్శులుగా శంకరయ్య, భీరప్పలను ఎన్నుకున్నారు.



నూతన అధ్యక్షుడు నక్క రోశయ్య

'పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి'

రేగోడు, జనవరి 6: మోడల్ పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రులే బాధ్యతగా తీసుకోవాలని రేగోడు మోడల్ పాఠశాలలో పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. మోడల్ పాఠశాలలో సమస్యలు ఉన్నాయని, విద్యార్థులకు తాగునీరు అందడంలేదని అన్నారు. నీటిసంపు నిర్మించినా నిరుపయోగంగా మారిందని తెలిపారు. పాఠశాల భవనం అసంపూర్తిగానే ఉందని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి బాలికల వసతిగృహం పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీతానారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మోడల్ పాఠశాలలో మాట్లాడుతున్న మంజరి

డిప్యూటీ స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ

పెద్దశంకరంపేట, జనవరి 6 : తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పెద్దశంకరంపేట మాజీ ఎంపీపీ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ శనివారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మెదక్‌డిప్యూటీ స్పీకర్‌ను కలసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట టీఆర్ఎస్ నాయకులు క్రిష్ణమూర్తి, రమేష్‌లున్నారు.



డిప్యూటీ స్పీకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్

టీఎస్ సీపీఎస్ఈయూ అధ్యక్షుడిగా రమేష్

అల్లాదుర్గం/టేక్మాల్, జనవరి 6: తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ టేక్మాల్ మండల అధ్యక్షుడుగా రమేష్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు దేవిరాజ్ ఆధ్వర్యంలో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమా వేశంలో జిల్లాఅధ్యక్షుడు మాట్లాడుతూ 7న జరిగే అయుత ధర్మదీక్షలో ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



టీఎస్ సీపీఎస్ ఈయూ అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, శ్రీనివాస్

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం : ఎంపీపీ



పెద్దశంకరంపేటలో విద్యార్థులకు వడ్డిస్తున్న ఎంపీపీ సంగమేశ్వర్

పెద్దశంకరంపేట, జనవరి 6 : విద్యార్థులకు చిన్నప్పటి నుండి సరైన పౌష్టికాహారం అందిస్తేనే వారి పెరుగుదల సాధ్యమౌతుందని పెద్దశంకరంపేట ఎంపీపీ రాయిని సంగమేశ్వర్ అన్నారు. శనివారం బాలికల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నభోజన పథకంలో నూతనమెనూను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వేణుగోపాల్‌గౌడ్, సుభాష్‌గౌడ్, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు విజయ్‌రామరాజు, ఎంఈవో పోచయ్య, నాయకులు సురేశ్‌గౌడ్, పున్నయ్య, హెచ్ఎం కె.వీ రవీందర్, ఉపాధ్యాయులు జనార్దన్, చక్రపాణి, రామక్రిష్ణగౌడ్, సునీత, తదితరులు పాల్గొన్నారు.

'దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి'

పెద్దశంకరంపేట, జనవరి 6 : దళితుల పక్షాన నిలబడినందుకు సంగమేశ్వర్‌పై దాడి చేశారని, దాడిచేసిన వారిని వెంటనే శిక్షించాలని టీమాస్‌ఫోరం జిల్లాకమిటీ సభ్యులు ఏ. మల్లేశం అన్నారు. శనివారం పెద్దశంకరంపేట సీఐటీయూ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గతంలో కమలాపూర్ గ్రామంలో దళితులకు అగ్రవర్ణాలకు జరిగిన ఘర్షణ విషయంలో సంగమేశ్వర్ దళితులకు అండగా నిలబడ్డాడంటూ దాడిచేయడం అమానుషమన్నారు. సామాజికన్యాయం కోసం తెలంగాణలో టీమాస్‌ఫోరం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు తుకారం, దళిత సంఘాల నాయకులు విజయ్, దుర్గయ్య, సాయిలు, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డిప్యూటీ స్పీకర్ జన్మదిన వేడుకలు

హవేళీఘణపూర్, జనవరి 6: శనివారం మండల కేంద్రమైన హవేళీఘణపూర్‌లోని పంచాయతీ కార్యాలయంవద్ద డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్‌ను కట్‌చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లావణ్యారెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ సునీతాసాయిలు, ఎంపీపీ లక్ష్మీకిష్టయ్య, సర్పంచులు బ్రహ్మం, పోచయ్య, పద్మరాజు, ప్రభాకర్, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాపన్నపేటలో

పాపన్నపేట, జనవరి 6: ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను పాపన్నపేటలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ పవిత్ర దుర్గయ్య ఆధ్వర్యంలో స్థానిక నాయకులు మండల సర్వసభ్య సమావేశమందిరంలో ఘనంగా జరుపుకున్నారు. శనివారం వారు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి ఉపసభాపతిని ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలంటూ వేడుకొన్నట్లు ఎంపీపీ పేర్కొన్నారు. అనంతరం ఎంపీపీ కార్యాలయంలో స్థానిక నాయకుల సమక్షంలో ఎంపీపీ పవిత్ర ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. అనంతరం ఉపసభాపతికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు, నాగ్సాన్‌పల్లి ఎంపీటీసీ సత్యనారాయణగౌడ్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గురుమూర్తిగౌడ్, లింగాయిపల్లి ఎంపీటీసీ నిమ్మల నారాయణ, కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్, సర్పంచులు కిష్టయ్య, రామాగౌడ్, మండల టీఆర్ఎస్ నాయకులు దుర్గయ్య, కిష్టాగౌడ్, రాంరెడ్డి, ఉమామహేశ్వర్, బాబాగౌడ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.





హవేళీఘణపూర్‌లో కేక్‌ను కట్ చేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, పాపన్నపేటలో ఉపసభాపతి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న ఎంపీపీ, నాయకులు

జిల్లా అంతటా గాలికుంటు నివారణ మందులు

- రైతులు తప్పని సరిగా వేయించాలి
- జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి అశోక్‌కుమార్

మెదక్ రూరల్, జనవరి6: జిల్లాలోని అన్ని గ్రామాల్లో గాలికుంటు టీకాలు ఇవ్వడం జరుగుతుందని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం మెదక్ మండలంలోని కొంటూర్, ఖాజిపల్లిలో మూగజీవాలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. జననరి 13 వరకు మండలాలవారీగా ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వ్యాధి సోకడం వల్ల పశువులు మృత్యు వాతపడే ప్రమాదం ఉందన్నారు. ముందస్తు జాగ్రత్తగా టీకాలు తప్పనిసరిగా ఇప్పించాలన్నారు. రాష్ట్రప్రభుత్వం మూగజీవాలు రక్షణ కోసం చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల జిల్లాలోని 2.38 లక్షల పశువులకు టీకాలు ఇస్తున్నట్లు వివరించారు. 102 మంది సిబ్బంది గ్రూపులుగా ఏర్పడి గ్రామాల్లో శిబిరాలు ఏర్పాటుచేసి టీకాలు వేస్తున్నారన్నారు. రైతులు ఆజాగ్రత్త చేయకుండా తప్పనిసరిగా ఇప్పించాలని కోరారు. రెండు గ్రామాల్లో 377 పశువులకు టీకాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి ఉమామహశ్వర, శివాజీ, మధు తదితరులు పాల్గొన్నారు.



గేదెకు గాలికుంటు టీకాను వేస్తున్న జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి అశోక్‌కుమార్

మక్తభూపతిపూర్ హైస్కూల్‌లో కొత్త మెనూ



బిర్యానీని వడ్డిస్తున్న ప్రధానోపాధ్యాయుడు నరేశ్, మధ్యాహ్న భోజన ఇన్‌చార్జి యాదగిరి

- ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌష్టికాహారం అందజేత

మెదక్ రూరల్, జనవరి 6: మక్తభూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం నూతనమెనూను శనివారం ప్రారంభించారు. కేంద్రప్రభుత్వం సూచనలకు అనుగుణంగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తమెనూను ప్రారంభించారు. ఇందులో భాగంగా మధ్యాహ్న భోజనంలో ప్రతీవారంలో రెండు గుడ్లు పంపిణీ చేసేవారు. కానీ కొత్తమెనూ ప్రకారం మరింత పౌష్టికాహారం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విద్యార్థులకు మెనూలో వెజ్ బిర్యానిని అందజేశారు. అందులో పలురకాల కూరగాయలను చేర్చి బిర్యాని చేసి విద్యార్థులకు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరేశ్, మధ్యాహ్న భోజన ఇన్‌చార్జి యాదగిరి, ఎస్ఎంసీ చైర్మన్ రాములు, ఉపా ధ్యాయుల బృందం పాల్గొన్నారు.

'నాసిరకంగా డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం'



నిర్మాణాలను పరిశీలిస్తున్న టీమాస్ నాయకులు మల్లేశం

హవేళీఘణపూర్, జనవరి 6: ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాల పనుల్లో నాణ్యత కొరవడిందని టీమాస్ నాయకులు మల్లేశం ఆరోపించారు.

శనివారం మండలకేంద్రమైన హవేళీఘణపూర్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాసిరకమైన నిర్మాణాలతో దీర్ఘకాలం ఇళ్లు మనలేవని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇంజనీర్ల పర్యవేక్షణలో ఇళ్లను దృఢంగానిర్మించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో గోపాల్, అశోక్, సత్యం పాల్గొన్నారు.

'ఏటీఎల్‌తో విద్యార్థులకు చేరువగా నైపుణ్యం'

గజ్వేల్, జనవరి 6: అటల్ టికిరింగ్ ల్యాబ్‌కు సెయింట్ మేరీస్ విద్యానికేతన్ ఎంపికవడంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మరింత నైపుణ్యత దరిచేరనున్నదని సెయింట్‌మేరీస్ విద్యాసంస్థల చైర్మన్ గోపు ఇన్నారెడ్డి అన్నారు. దేశంలో 10లక్షల మంది విద్యార్థులను శాస్త్రవేత్తలుగా తీర్చదిద్దాలనే ఉద్దేశంతో ప్రధాని మోదీ నీతిఆయోగ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మిషన్‌లో తమ పాఠశాలకు అవకాశం లభించడం అదృష్టమన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

మెదక్ అర్బన్, జనవరి 6: సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మెదక్‌తో పాటు భూపతిపూర్, గుట్టకిందిపల్లి, తిమ్మానగర్ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం కలుగుతుందని ట్రాన్స్కో ఏడీ సత్యనారాయణ తెలిపారు. ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

అయుత ధర్మదీక్షకు టీపీటీఎఫ్ జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు

మెదక్ అర్బన్, జనవరి 6: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఆదివారం గజ్వేల్‌లో నిర్వహించే అయుత ధర్మదీక్షకు టీపీటీఎఫ్ మెదక్‌జిల్లాశాఖ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని జిల్లా అధ్యక్షుడు కాముని రమేశ్ తెలిపారు. శనివారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ సీపీఎస్ రద్దుచేయాలని డిమాండ్‌చేస్తూ టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో మండల, జిల్లా కేంద్రాల్లో ధర్నా నిర్వహించి, సీపీఎస్‌ను రద్దుచేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి హీరాలాల్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్, జిల్లా కార్యదర్శులు రాంకిషన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

9న ర్యాలీ

మెదక్ అర్బన్, జనవరి 6: అంధుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ 209వ జన్మదినం పురస్కరించుకొని ఈ నెల 9 కలెక్టరేట్ గేటు నుంచి కార్యాలయం వరకు అంధులచే ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మహిళ, శిశు, వికలాంగుల జిల్లా సంక్షేమాధికారి జ్యోతిపద్మ ఓ ప్రకటనలో తెలిపారు.

ఘనంగా నారాయణదాసు ఆరాధనోత్సవం

చిన్నశంకరంపేట, జనవరి 6: కలికి నారాయణదాసు 35వ ఆరాధనోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని నారాయణదాసు సమాధివద్ద జరిగిన ఆరాధనోత్సవ కార్యక్రమానికి భక్తులు హాజరయ్యారు. జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పీఎం రాజేశ్వర్, జాల దాసు, వై.కిష్టయ్య, గేటుమీది వెంకటితోపాటు పాల్గొన్నారు.

వర్గల్‌లో ఎన్ఎస్ఎస్ శిబిరం

వర్గల్, జనవరి 6: వర్గల్ మండల కేంద్రంలో గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు శనివారం స్థానిక బీసీ సంక్షేమ వసతిగృహంలో శిబిరం నిర్వహించారు.

నర్సాపూర్

ఇరుకైన బస్టాండుతో ఇబ్బందులు



బస్టాండు వద్ద నిలిచిపోయిన వాహనాలు

శివ్వంపేట: మండల కేంద్రమైన శివ్వంపేటలో బస్టాండు రోడ్డుకు ఆనుకొని ఉండటంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. నర్సాపూర్-తూప్రాన్ ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న శివ్వంపేట బస్టాండుతో ప్రయాణికులకు ఇబ్బందులతో పాటు గతంలో ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. దీనికి తోడు ఆటోలు నిలుపడంతో బస్సుల రాకతో

పట్టించుకోని అధికారులు

ట్రాఫిక్ సమస్యతో ప్రజలు, వాహనదారులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు సంవత్సరాల క్రితం ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఈ బస్టాండును సందర్శించి ఇబ్బందులు ఉండటంతో కూల్చివేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థలంకు ఆనుకొని నిర్మించాలని ఎంపీ నిధుల నుంచి నిధులు మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి రోజు తూప్రాన్-నర్సాపూర్ ప్రధాన రహదారిపై నిత్యం వేల సంఖ్యలో వాహనాలు తిరుగడంతో బస్టాండు సమీపంలో ట్రాఫిక్ అంతరాయం కలిగి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరుకున్న బస్టాండ్‌ను కూల్చివేసి నూతన బస్టాండును ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఇబ్బందులు తప్పడం లేదు



నర్సాపూర్-తూప్రాన్ ప్రధాన రహదారికి బస్టాండు ఆనుకొని ఉండటంతో వాహనదారులు, ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. బస్టాండు రహదారికి ఆనుకొని ఉండటంతో వాహనాలు నిలిచి ట్రాఫిక్ సమస్యతో గతంలో పలు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. అధికారులు స్పందించి ఇరుకుగా ఉన్న బస్టాండును తొలగించి, నూతన బస్టాండ్ ఏర్పాటు చేయాలి.

– శివ్వంపేటకు చెందిన ధన్‌రాజ్

ఘనంగా సత్యసాయి పల్లకీ సేవ

కౌడిపల్లి, జనవరి 6: కౌడిపల్లి మండల కేంద్రంలో శ్రీ సత్యసాయి పల్లకీ సేవ ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆధ్యాత్మిక కోఆర్డినేటర్ జగన్నాథరావు, ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ సాయిబాబాల ఆధ్వర్యంలో శనివారం కౌడిపల్లి గ్రామ నలువీధుల్లో శ్రీ సత్యసాయి పల్లకీని ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్థానిక హనుమాన్ ఆలయం వద్ద భజన కార్యక్రమాలు చేపట్టారు. గత తొమ్మిది వారాలుగా భక్తిశ్రద్ధలతో భజనలు చేసి కౌడిపల్లిలో శ్రీ సత్యసాయి భజన మండలిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో శ్రీ సత్యసాయి భక్తులు శంకర్, వెంకట్‌గౌడ్, కె.రాములు, పోతాగౌడ్, శెట్టయ్య, మహిళా భక్తులు పాల్గొన్నారు.

ఒక్క కొబ్బరికాయలో రెండు కొబ్బెరలు

నర్సాపూర్‌రూరల్, జనవరి 6: నర్సాపూర్ మండలం పెద్దచింతకుంటలోని శ్రీ జల హనుమాన్ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఓ భక్తుడు ఆలయంలో కొబ్బరికాయ కొట్టాడు. ఆ కొబ్బరికాయలో రెండు కొబ్బెరలు ఉన్నాయి. దీంతో అక్కడ ఉన్న భక్తులు ఆసక్తిగా చూశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రభుగౌడ్, మాణయ్య, పూజారి మురళీధర్‌శర్మ తదితరులు ఉన్నారు.

'పద్మశాలీల భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలి'

కౌడిపల్లి, జనవరి 6: కౌడిపల్లి మండల కేంద్రంలో పద్మశాలీ భవన నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని ఆ సంఘం నేతలు కౌడిపల్లి ఎంపీపీ అధ్యక్షురాలు చిలుముల పద్మా నర్సింహ్మారెడ్డి వినతిపత్రం అందజేశారు. శనివారం కౌడిపల్లి పద్మశాలీ సంఘం నేతలు శెట్టయ్య, నర్సింలు, దుర్గయ్య, ప్రభాకర్, తిరుమలేశ్ తదితరులు మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అధికార టీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి శ్రద్ధ తీసుకొని పద్మశాలీల భవన నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని కోరారు. గత కొంతకాలంగా పద్మశాలీ భవనం లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

చిలప్‌చెడ్, జనవరి 6: టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఎంఈవో చంద్రశేఖర్ ఆవిష్కరించారని ఆ సంఘం మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రతన్, రాజశేఖర్‌రెడ్డిలు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై సీపీఎస్ రద్దు కోసం టీపీటీఎఫ్ ఎనలేని పోరాటం చేస్తుందని అన్నారు.

వక్ఫ్‌బోర్డు భూముల వివరాలను అందించండి

కౌడిపల్లి మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎంఏ.రషీద్

కౌడిపల్లి, జనవరి 6: కౌడిపల్లి మండల కేంద్రంలో అన్యాక్రాంతమవుతున్న వక్ఫ్‌బోర్డు భూముల వివరాలను అందించాలని కౌడిపల్లి మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎంఏ.రషీద్, ఉపాధ్యక్షుడు రసూల్, కోశాధికారి పాషా తదితరులు కోరారు. శనివారం వారు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌడిపల్లి మండల కేంద్రంలో అన్యాక్రాంతానికి గురవుతున్న సర్వే నెంబరు 157లో (రెండు గుంటలు), 404లో (ఎకరా పది గుంటలు), 235లో (పదిహేను గుంటలు)లు గత 30 సంవత్సరాలుగా అన్యాక్రాంతానికి గురవుతున్నాయని అన్నారు.

రెవెన్యూ అధికారులు సమగ్రంగా సర్వే నిర్వహించి వక్ఫ్‌బోర్డు భూములను కాపాడాలని కోరారు. వక్ఫ్‌బోర్డు భూముల గుర్తింపులో రెవెన్యూ అధికారులు మైనార్టీలకు సహకరించాలని వారు పేర్కొన్నారు.

డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డిని కలిసిన మండల నాయకులు



డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న మండల నాయకులు

శివ్వంపేట, జనవరి 6: డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, ఎంపీటీసీల ఫోరం జిల్లా కన్వీనర్ మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, నాయకులు అర్జున్, గొరై వెంకట్‌రెడ్డిలు మెదక్‌లోని ఆమె స్వగృహానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు నాయకులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.

రోడ్డు మధ్యలో గుంతలు

కొల్చారం, జనవరి 6: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను విడుదల చేసింది. కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో మూడు మాసాలుగా ఇందిరానగర్ కాలనీలో రోడ్డు మధ్యలో గుంత ఏర్పడింది. వాహనాలు, పశువులు వెళ్లడంతో ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు.

గతంలో పలుమార్లు అధికార ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి గుంతను పూడ్చాలని వారు కోరుతున్నారు.



రాంపూర్ రోడ్డు మధ్యలో ఉన్న గుంతలు

'భూ ప్రక్షాళన రికార్డులు సక్రమంగా ఉండాలి'



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ మనోహర్‌చక్రవర్తి

నర్సాపూర్, జనవరి 6: మూడు నెలల పాటు గ్రామాల్లో నిర్వహించిన భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా నిర్వహించిన ప్రతి అంశానికి సంబంధించిన సమగ్ర సమాచారం ప్రతి వీఆర్వో కలిగి ఉండాలని తహసీల్దార్ మనోహర్‌చక్రవర్తి సూచించారు. శనివారం నర్సాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ రికార్డుల ప్రక్షాళనకు సంబంధించిన ఫైళ్లను పరిశీలించడానికి మెదక్ ఆర్డీవో నగేశ్‌ను మండలానికి ప్రత్యేకాధికారిగా జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ప్రత్యేక అధికారి కార్యాలయానికి ఎప్పుడైనా వచ్చి వాటిని పరిశీలించే అవకాశముంటుందన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో రెండు పర్యాయాలు నిర్వహించిన గ్రామసభల్లో ప్రభుత్వం సూచించిన మేరకు రికార్డులన్నింటినీ సరి చేసి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రస్తుతం తప్పొప్పులు, సవరణలు ఈ నెల 20వ తేదీలోపు పూర్తి చేయాలని, గడువు ఉన్నందున అప్పటి వరకు వాటిని పూర్తి చేయాలని వీఆర్వోలకు సూచించారు. వీఆర్వోలు భూ రికార్డుల ప్రక్షాళన తర్వాత భూములకు సంబంధించిన సమగ్ర సమాచారం వాస్తవానికి అనుకూలంగా ఖచ్చితంగా ఉండా లేదా అనే విషయాలను క్షుణంగా పరిశీలించి సమాచారం పూర్తిగా ఉండాలన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ పెంటయ్య, ఆర్ఐ ప్రభాకర్ వీఆర్వోలు పాల్గొన్నారు.

'వందశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి చేయాలి'

కౌడిపల్లి, జనవరి 6: కార్యదర్శులందరూ అన్ని గ్రామాల్లో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి చేయాలని ఎంపీపీ అధ్యక్షురాలు చిలుముల పద్మానర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం కార్యదర్శుల సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అర్హులైన వారందరికీ మరుగుదొడ్ల నిర్మాణం కోసం వెంటనే నిధులను కేటాయించాలన్నారు. ఆయా గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టే లబ్ధిదారులకు ప్రభుత్వపరంగా అన్ని సహాయ కార్యక్రమాలు చేయాలన్నారు. సమస్యాత్మకమైన గ్రామాల్లో పాలకవర్గం నేతల సమన్వయంతో మరుగుదొడ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలన్నారు.

కార్యదర్శులు స్థానికంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి శాఖ పరమైన సమస్యలు రాకుండా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సత్యనారాయణ, కార్యదర్శులు నరేశ్‌కుమార్, నాగేశ్, వెంకటేశ్, వేణుగోపాల్, దివ్యపాల్ పాల్గొన్నారు.

తూప్రాన్	9440448764
తూప్రాన్ రూరల్	9440203231
వెల్దుర్తి	9441151217
చేగుంట	9440788445
నార్సింగ్	9440788445
మనోహరాబాద్	9440448764

ఆంధ్రజ్యోతి 9
మెదక్ • ఆదివారం
7 జనవరి 2018
www.andhrajyothy.com

విద్యార్థుల్లో నైపుణ్యం వెలికి తీయడమే లక్ష్యం

» పీపుల్స్ ఫర్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి అరవింద్

చేగుంట, జనవరి 6: విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడం కోసం పోటీ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు పీపుల్స్ ఫర్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అరవింద్ పేర్కొన్నారు. మండలకేంద్రమైన చేగుంటలోని ఆదర్శ పాఠశాలలో శనివారం వివిద పాఠశాలల విద్యార్థులకు ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న విషయాలపై పోటీలు నిర్వహించారు. ఇంగ్లీష్, తెలుగు మీడియం విద్యార్థులు కాలుష్యం, అవినీతి, పర్యావరణం, విద్యాభివృద్ధి తదితర అంశాలపై ఉపన్యాసాలు ఇచ్చారు. ఇంగ్లిష్ మీడియం నుంచి శ్రీకృష్ణవేణి పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి శ్రీజ మొదటి బహుమతి, 6వ తరగతి చదువుతున్న శ్రీవాణి రెండో బహుమతి, మోడల్ పాఠశాల విద్యార్థి ప్రియాంక మూడో బహుమతి సాధించారు. తెలుగు మీడియంలో మక్కరాజ్‌పేట పాఠశాల విద్యార్థి లక్ష్మణ్‌రెడ్డి మొదటి బహుమతి, రెడ్డిపల్లి పాఠశాల విద్యార్థి మానసకు రెండో బహుమతి, చందంపేట పాఠశాల విద్యార్థి ప్రవీణ్ మూడో బహుమతి లభించింది. నైతిక విలువల పెంపు, సామాజిక సేవ అనే అంశాలపై, ఫిబ్రవరి మూడో తేదీన నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. వీరూ హైదరాబాద్‌లోని బాబూజగ్జీవన్‌రాం భవన్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయిపోటీల్లో మెదక్ జిల్లా నుంచి ప్రాతినిద్యం వహించనున్నారు.


గెలుపొందిన విద్యార్థులకు బహుమతిని అందజేస్తున్న పీపుల్స్ ఫర్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అరవింద్, రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు

డిప్యూటీ స్పీకర్‌కు శుభాకాంక్షల వెల్లువ


పద్మాదేవేందర్‌రెడ్డికి జన్మదిన శుభాక్షాంక్షలు తెలుపుతున్న నాయకులు

తూప్రాన్, జనవరి 6: రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డిని శనివారం పలువురు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తూప్రాన్, మనోహరాబాద్ మండలాలకు చెందిన పలువురు నాయకులు డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి తన ఇంటి వద్ద కలిసి అభినందనలు తెలిపారు. తూప్రాన్‌కు చెందిన టీఆర్ఎస్ యూత్ విభాగం జిల్లా నాయకుడు బుడ్డ ఆంజి పద్మాదేవేందర్‌రెడ్డిని కలిసి అభినందనలు తెలిపారు.

‘ధర్మదీక్ష’ను విజయవంతం చేయండి’

చేగుంట, జనవరి 6: సీపీఎస్ రద్దు కోసం తలపెట్టిన అయుత ధర్మదీక్షన విజయవంతం చేయాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. ఈనెల 7వ తేదీ ఆదివారం సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్‌లో నిర్వహిస్తున్న అయుత ధర్మదీక్షకు హైకోర్టు అనుమతిచ్చినందున సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాల నుంచి 30 వేలకు పైగా హాజరవుతున్నారని, ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పెద్దసంఖ్యలో తరలివచ్చి ప్రభుత్వానికి ఉపాధ్యాయుల సత్తా ఏమిటో చూపించాలని కోరారు. మండలంలోని మక్కరాజ్‌పేట పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు ఆయుత ధర్మదీక్షపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చల్ల లక్ష్మణ్, ఉపాధ్యాయులు మనోహర్, సలీం, వీణ, ప్రభాకర్, కృష్ణ, వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మక్కరాజ్‌పేటలో అయుత ధర్మదీక్ష వాల్‌పోస్టర్‌తో ఉపాధ్యాయులు

వీఆర్‌ఏ మృతి కారకులను కఠినంగా శిక్షించాలి

» సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏ.మహేందర్‌రెడ్డి

తూప్రాన్, జనవరి 6: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం మార్తాండ వీఆర్‌ఏగా పనిచేస్తున్న కారేగాంకు చెందిన బోయిని సాయిలు మృతికి కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ మెదక్ జిల్లా గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం డిమాండ్ చేసింది. శనివారం తూప్రాన్ ఆర్డీవో మధుకు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఏ.మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈనెల 4న కాకివాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో అడ్డుకోడానికి వచ్చిన వీఆర్‌ఏ సాయిలును ఇసుక ట్రాక్టర్‌తో ఢీకొట్టి హతమార్చినట్లు వివరించారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మృతుడు వీఆర్‌ఏ సాయిలు కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా, వారి కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందులో తూప్రాన్ వీఆర్‌ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు పోచయ్య, తూప్రాన్ మండలాధ్యక్షుడు ఎం.నారాయణ, నరేందర్, రవీందర్, కిరణ్, సుగుణమ్మ, రమేష్, యూఈఈయూ జిల్లా అధ్యక్షుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.


తూప్రాన్ ఆర్డీవో మధుకు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

పంచముఖాలయంలో ప్రత్యేక పూజలు

తూప్రాన్ రూరల్, జనవరి 6 : తూప్రాన్ బైపాస్ రోడ్డుపక్కనున్న పంచముఖ హనుమాన్ ఆలయంలో శనివారం పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ విగ్రహానికి చందన లేపనం, వస్త్రాలు, ఫలపుష్పాలతో అలంకరణచేసి, తమలపాకు పూజలు నిర్వహించి, నైవేద్యాలను సమర్పించారు. మహా శివలింగానికి అభిషేకం, గణపతి, పార్వతీమాత విగ్రహాలకు వస్త్రాలంకరణ చేశారు. నవగ్రహాది దేవతలకు శనిదోష నివారణ పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి శనివారం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు ఆలయ ధర్మకర్త రామునిగారి దుర్గాగౌడ్ తెలిపారు. మూడేళ్ల నుంచి ఆలయంలో ప్రతినెల రెండో శనివారం ప్రత్యేక పూజోత్సవాలు, హోమ కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగుతున్నట్లు, దాతలు ఆలయ అభివృద్ధికి సహకరించాలని సూచించారు.


పంచముఖ హనుమాన్ స్వామికి హారతినిస్తున్న పూజారి


వైద్యశిబిరంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

జీడిపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

మనోహరాబాద్ (తూప్రాన్), జనవరి6: మనోహరాబాద్ మండలం జీడిపల్లిలో శనివారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జీడిపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన శిబిరంలో 96 మందికి కంటి వైద్య పరీక్షలు చేశారు. ఇందులో 12 మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించారు. వారికి ఉచితంగా హైదరాబాద్‌లో ఆపరేషన్ చేయించనున్నట్లు వైద్య అనుబంధ కంటి వైద్య అధికారి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వచ్చిన వారికి కంటి సమస్యలు, మోతి బిందు శుక్లము, గ్లూకోమ, నీటికాసుల జబ్బుపై అవగాహన కల్పించారు. ఒకరూ కళ్లను దానము చేయడం వల్ల ఇద్దరికి చూపు కల్పించవచ్చన్నారు. దీంతోచనిపోయిన తర్వాత తమ కళ్లను ధానం చేయడానికి పలువురు ముందుకు వచ్చారని రమేష్ వివరించారు. ఇందులో ఆరోగ్య కార్యకర్తలు రాధాబాయి, వీణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు రుద్రారంలో

చేగుంట, జనవరి 6: చిన్నశంకరంపేట మండలం రుద్రారం గ్రామంలో ఈనెల 7వ తేదీ ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చేగుంట మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు ఆకుల సుకేందర్ తెలిపారు. పుష్పగిరి కంటి ఆస్పత్రి, మేడ్చల్ రోటరీ క్లబ్ సహకారంతో కంటి పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయడమే కాకుండా కంటి అద్దాలు అందిస్తున్నమని తెలిపారు. కంటి జబ్బులతో బాధపడే వారు ఉచిత కంటి శిబిరంలో పాల్గొని పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు.

శిక్షణ తరగతులకు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు

చేగుంట, జనవరి 6: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌లో నిర్వహించనున్న రాజకీయ శిక్షణా తరగతులకు మండలం నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కార్యకర్తలకు సామాజిక, రాజకీయ అంశాలపై రెండు రోజులు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి మండలం నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు బాలసాయి హరిప్రసాద్, ఎర్ర యాదగిరి, కొల్పుల స్వామి, మైలారం రాంచందర్, బాలనర్సయ్య, స్వామి తదితరులు తరలివెళ్లారు.

ఆ నలుగురు?

పెళ్లికి పిలిస్తే వెళ్లాలి.. చావు కబురు తెలిస్తే వెళ్లాలి అని పెద్దలు చెబుతుంటారు. కానీ ప్రస్తుత సమాజంలో చావుకు పిలిచినా వెళ్లలేని దుస్థితి. గ్రామీణ ప్రాంతాల నుంచి ఇతర దేశాలకు వెళ్లిన వారు తమ తల్లిదండ్రుల అంత్యక్రియలకు కూడా రాలేకపోతున్నారు. ఇంకొంతమంది బతికున్నప్పుడు తమ కోసం ఏమీ చేయలేదని రావడంలేదు. ఇప్పుడు నలుగురి ఆప్యాయతను సంపాదించుకోవడం గగనమైపోయింది. ఆత్మ అజాత శత్రువని భీష్ముడు భారతంలో చెప్పాడు.. అందుకే ఎవరైనా మరణిస్తే ఆ నలుగురు మనవై అంత్యక్రియలు నిర్వహించాలని పెద్దలు సూచిస్తున్నారు.

- వాహనం లేకపోతే మృతదేహం తరలని స్థితి
- గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణం
- అడ్డంకులుగా మారిన ఆచార వ్యవహారాలు
- తగ్గుతున్న బాంధవ్యాలు

అక్కన్నపేట, జనవరి5: ఒక్కడై రావడం, ఒక్కడిగా పోవడం సృష్టి దర్మం. కాని ఆ పొయే క్రమంలో నలుగురి ఆప్యాయతను సంపాదించు కోవడం మంచి తనానికి నిదర్శనం. మరణానంతరం మృతదేహాన్ని మోసేందుకు నలుగురిని సంపాదించుకోగలమా అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుత సమాజంలో తమకు ఆస్థి పంచలేదని ఇతరులకు ఎక్కువగా ఇచ్చాడని, బతికుండగా మా ఇంటికి రాలేదని ఇలా అనేక కారణాలతో మరణించిన వారిపై కూడా పట్టు సాధించే సందర్భాలూ లేక పోలేదు. పెళ్లికి పిలిస్తే వెళ్లాలి. చావు కబురు తెలిస్తే రావాలి అనేది పెద్దల నానుడి. అయితే అది ఆచరణలో మాత్రం ఉండడం లేదు. ఆ శకునాలు.. ఈ శకునాలు అంటూ కొంత మంది, ఆస్థి తగాదాలు అంటూ మరికొంత మంది అత్యక్రియల వద్దకు వెళ్లకుండా దూరంగా ఉంటున్న రోజులివి. దీంతో అయిన వారితో అంత్యక్రియలు నిర్వహించుకోవడం అనేది ఎవరికో తప్ప సాధ్యం కావడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి పద్ధతులు ఎక్కువగా పాటిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబసభ్యులు ఆనలుగురి కోసం అన్వేషించాల్సి వస్తుంది.

ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో నివాసం ఉండే వారిలో ఎక్కువ మంది వృద్ధులు కావడం. యువతరం వలసలు వెళ్లి పోవడం, ఎవరికి వారు దూరంగా నివసించడం. సమయానికి అందుబాటులో లేక పోవడం పెద్ద సమస్యగా మారింది. దీంతో అదే సామాజిక వర్గానికి చెందిన వారితో లేక దూరపు చుట్టాలను బతిమిలాడుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కొరివి పెట్టడానికి కొడుకులు ఉన్నా వాళ్లు అమెరికా లేదా ఇతర దేశాల నుంచి రావడానికి మూడు నాలుగు రోజులు పట్టడంతో చేసేదేమి లేక అయిన వాళ్లే అంత్యక్రియలు నిర్వహిస్తున్న ఘటనలు పరిపాటిగా మారాయి. ఒకప్పుడు సంప్రదాయాలు, విలువలు కట్టు బాట్లకు పెద్ద పీట వేసే వారు నేడు కనీసం తలకొరివి పెట్టించుకోలేని దుస్థితి.. మారుతున్న సామాజిక, ఆర్థిక పరిస్థితులకు నిదర్శనం. పుత్రుడు పున్నామనరకం నుంచి తప్పిస్తాడనేది నిజమో, కాదో తెలియదు కాని మరణించిన మనిషి ఆత్మతృప్తికి మాత్రం అది అవసరం. తల కొరివి పెట్టడమొక్కటే కాదు తన గోత్రికులు, తనను ఘనంగా సాగనంపాలనేది కూడా వారి ఆలోచన. కొందరు వృద్ధులయితే తాము కాలం చేస్తే తల కొరివి పెట్టేందుకు కచ్చితంగా రావాలంటూ బతిమిలాడుకుంటున్న సందర్భాలూ లేక పోలేదు. వారి వేదన, ఆవేదన చూసిన కొందరు ముసలోడు ఇలా మాట్లాడుతున్నాడేంటి అని కొట్టి పారేస్తారు. ఆర్థిక సంబంధాలే అన్నింటినీ శాషిస్తున్న రోజులివి. ఇటీవల ఎక్కడైనా ఓ మనిషి చనిపోతే సంబంధిత వ్యక్తి తాలుకూ పెద్దమనిషి కాటికి ఎవరు తీసుకెళ్తారా అనే ఆలోచనలో పడుతున్నాడు. పట్టణ, గ్రామీణ ప్రాంతం అని తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో ఉన్న దుస్థితి ఇది. మారుతున్న కాలంలో పార్థివ దేహాలను తీసుకెళ్లేందుకు పలు స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయి. ఇన్ని సదుపాయాలు ఉన్నా.. కనీసం పార్థివ దేహన్ని వాహనం వద్దకు తీసుకెళ్లేందుకు కాని అనంతరం అంత్యక్రియల ప్రదేశంలో నిర్వహించేందుకు తప్పనిసరిగా ఆ నలుగురి అవసరం ఉంది. ఆ నలుగురిని వెతుక్కునే పరిస్థితి ఎలా ఉన్న తల కొరివి పెట్టేవాడి కోసం వెతుక్కుంటున్న ఈ రోజుల్లో ఆ నలుగురిని సంపాదించగలిగిన వాడు నిజంగా గొప్పవాడే.


గరుడ వాహనం


వైకుంఠ ధామం

మనిషి చనిపోతే అంత్యక్రియలు నిర్వహించడానికి కుమారుడు, పార్థివ దేహన్ని తీసుకెళ్లేందుకు నలుగురు గోత్రికులు(వంశీకులు), ఉండి తీసుకెళ్తే చనిపోయిన వ్యక్తి ఆత్మ శాంతిస్తుందనేది నమ్మకం. ఈ నమ్మకాన్ని నమ్ముకుంటే శవం కదిలే పరిస్థితి లేదు. గోత్రికులు కాదు కదా కనీసం అదే సామాజిక వర్గానికి చెందిన వారు కూడా అందుబాటులో ఉండడంలేదు. కొన్ని చోట్ల ఈ సంప్రదాయానికి తెరదించి మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియకు సహకరించడం సంతోషించాల్సిన విషయం. పట్టణ ప్రాంతాలకు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి ఊరికి ఒక్కరు స్థిర పడిపోయారు. దీంతో ఒక్క వంశానికి సంబంధించిన వారు ఒక్క చోటుకు రావడం అనేది అసాధారణం.

కనుమరుగవుతున్న బంధాలు

శరీరం నుంచి ఆత్మ వదిలిన తర్వాత అతడు ఆజాత శత్రువని బీష్ముడు భారతంలో చెప్పాడని పెద్దలు చెబుతుంటారు. దీనిని ప్రామాణికంగా తీసుకున్న మృతదేహంపై సాధింపులు అవసరం లేదు. నలుగురు వెళ్లి ఆ ప్రక్రియ నిర్వహిస్తే వారికి గౌరవం పెరుగుతుందే కాని తగ్గదు. ఇది తెలుసు కోలేక ఏదో సాధించామని చనిపోయిన మనిషిపై లేని పోని ప్రచారాలు చేసి అబాసు పాలవుతున్నారు. అన్నింటినీ పక్కన బెట్టి అంత్యక్రియలకు హాజరై సంప్రదాయాలను గౌరవిస్తే.. భావి తరాలకు ఉన్నత సాంకేతాలు ఇచ్చిన వారమవుతాం. అందుబాటులో లేని వారికి స్నేహితులే బంధువులు. అందుబాటులో ఉన్న వారు సంప్రదాయాలను గౌరవించాలని పెద్దలు సూచిస్తున్నారు.

అడ్డంకులుగా మారిన ఆచారాలు

అదే వంశానికి చెందిన గోత్రికులు తీసుకెళ్తే మంచిది.. అనేది నేటికి అనుసరిస్తున్న సంప్రదాయం. దీనిని నేటి తరానికి ఆచరించాలనే కోరికలున్నా అవి నెరవేరని పరిస్థితి. కనీసం ఒకే సామాజిక వర్గానికి చెందిన వారైనా ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవాలనేది కూడా సంప్రదాయమే. దీనికి ఎదురు వెళ్లలేక ఆ సామాజిక వర్గం వారు అందుబాటులో లేక కొందరు సతమతమవుతాన్నారు. ఈ సంప్రదాయాలను కాదని అనేక చోట్ల మృతుడిపై అభిమానం ఉన్న వారు సామాజిక వర్గంతో సంబంధం లేకుండా అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ మార్పు కనబడడం లేదు.

గ్రామీణ ప్రాంతాల్లో మరీ దారుణం...

పట్టణ ప్రాంతాల్లో గరుడ వాహనాల పేరుతో మృత దేహలను తీసుకెళ్లేందుకు కొన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో ఈ ప్రక్రియ కొంత మేర సజావుగానే సాగుతున్నది. గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ఇలాంటి ఏర్పాట్లు లేవు. దీనికి తోడు స్మశానాలు గ్రామానికి దూరంగా ఉండడం కనీసం 5 కిలోమీటర్ల పైగా నడవాల్సిన పరిస్థితి ఉండడంతో ఎవరూ ముందుకు రావడం లేదు. వాహనాలు అందుబాటులో ఉండవు. సంప్రదాయాలకు ఎదురెళ్లలేరు. దీంతో అంత్యక్రియల ప్రక్రియ క్లిష్టంగా మారుతున్నది.

సెల్‌ఫోన్ భూతం

- వ్యసనంగా మారుతున్న స్మార్ట్ ఫోన్ వాడకం
- పిల్లల ఎదుగుదలపై దుష్ప్రభావం
- పిల్లల్లో పెరుగుతున్న దృష్టి లోపం
- తల్లిదండ్రులే కారణమంటున్న నిపుణులు

కొమురవెల్లి రూరల్, జనవరి 6:

చింటూ సెల్‌ఫోన్‌తో ఆడడం ఇక ఆపేయ్యరా.. ఓ తల్లి అరుపు.

ఇప్పుడే కదా మొదలు పెట్టా.... చింటూ సమాధానం.

ఈ సంభాషణ ప్రతి ఇంట్లో ఉండేదే. సెలవు రోజుల్లో ఇంకా ఎక్కువ సార్లు వినిపిస్తుంది. తల్లిదండ్రులు హాలీడేను జాలీడేగా పరిగణించే రోజులు పోయాయి. రిస్క్‌డేగా భయపడుతున్నారు. పిల్లలకు సెల్‌ఫోన్ వినియోగం ఓ వ్యసనంలా మారిందని తల్లిదండ్రుల ఆరోపణ. సెలవు రోజు కూడా ఫోన్‌తో ఆడనివ్వరన్నది పిల్లల ఆరోపణ. అలవాటు ముదిరి వ్యసనం అవుతుందని ఫలితంగా పిల్లలు భవిష్యత్తులో తీవ్ర దుష్ప్రభావానికి లోనవుతారని నిపుణులంటున్నారు. పెరుగుదల గణనీయమైన రీతిలో ఉండే బాల్యంలో శారీరక శ్రమ లేకపోవడం వల్ల పిల్లల్లో శరీర అభివృద్ధి కావలసినంత జరగడం లేదని ఫలితంగా భవిష్యత్తులో తీవ్ర దుష్ప్రభావాన్ని చూపుతుందని వైద్యులంటున్నారు. తల్లిదుండ్రులు పిల్లలతో కాసేపు సరదాగా గడపడంలో విఫలమవుతున్నారని, విరామం లేని జీవితంలో తమ విద్యుక్తధర్మాన్ని నిర్వహించడం లేదని మానసిక శాస్త్రవేత్తల అభిప్రాయం. ఫలితంగా పిల్లలు దారి తప్పుతున్నారని దీనికి ప్రధానకారణం తల్లిదండ్రులేనని శాస్త్రవేత్తలు తెలుపుతున్నారు.



పిల్లలతో గడపడమొక్కటే మార్గం

నేటితరం పిల్లలు శారీరకబలాన్ని పెంచే ఆటలకన్నా మొబైల్ గేమ్స్ పైనే ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం తల్లిదండ్రులు తగినంత సమయం వారికోసం కేటాయించకపోవడమే. చిన్న వయసులో పిల్లల మానసిక స్థితిని నియంత్రించడం సులభం. హోమ్వర్కులో సహాయపడడం, కథలు చెప్పడం, వినడం, పిల్లలకు ఇష్టమైన రంగాన్ని గుర్తించి, వారి మనసును దానిపైకి మళ్లించడం, ఇంటిపనుల్లో పిల్లలు భాగస్వాములయ్యేలా ప్రోత్సహించడం, దినపత్రికలు చదివించడం వల్ల పిల్లలను ఫోన్‌కు దూరం చేయొచ్చు. పేరెంట్స్ ఎక్కువ సమయం తమ పిల్లలతో గడపడం అత్యుత్తమ మార్గం. స్మార్ట్ ఫోన్ నుంచి మామూలు ఫోన్‌కి మారడం మరోమార్గం. ప్రస్తుత ఇది అంత సులభం కాకున్నా తర్వాతి తరం భవిష్యత్తు కోసం అత్యవసరం. చదువు విషయంలో అత్యవసరమైతే తప్ప సెల్‌ఫోన్ ఇవ్వకూడదు. మానవ సంబంధాలను విచ్ఛిన్నం చేయగల శక్తిగా మారుతున్న ఈ సాధనాన్ని ఎంతవరకు వాడాలో పిల్లలకు ఎప్పటికప్పుడు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

—జైపాల్‌రెడ్డి, వ్యక్తిత్వ వికాస నిపుణుడు

స్మార్ట్ ఫోన్ వాడకం వల్ల సమస్యలు

స్మార్ట్‌ఫోన్‌ను అధికంగా వాడడం వల్ల అలసట, తీవ్రమైన కళ్ల మంటలు, కళ్లు కరకరలాడడం, వస్తువులు మసకబారినట్టు కనబడడం, తలనొప్పి, మెడనొప్పి, వెన్ను నొప్పి, దృష్టిలోపం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని నిపుణులంటున్నారు.


స్మార్ట్ ఫోన్ లో లీనమైన పిల్లలు



అతిగా వాడడం ఎంతో ప్రమాదం

సెల్ ఫోన్ వాడకం పిల్లల కంటిపై తక్షణ తీవ్ర ప్రభావం చూపుతుంది. స్మార్ట్ ఫోన్ నుంచి విడుదలయ్యే రేడియేషన్ ఎంతో ప్రమాదకరం. ఫలితంగా కలిగే ఒత్తిడి వల్ల కంటిలోని తడి ఆరిపోతుంది. ఈ సమయంలో మంట, ఇరిటేషన్ కలుగుతుంది. కళ్లు నలుపుకోవడం చేస్తారు. ఈ సమయంలో తల్లిదండ్రులు గుర్తించి తగు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. లేకపోతే కంటి వ్యాధి నిరోధకశక్తి తగ్గి కంజెక్టివిటీస్ అనే వ్యాధి బారిన పడతారు. జ్ఞానేంద్రియాల్లో అతి సున్నితమైన అత్యవసరమైనవి కళ్లు. దీనిలోని కండరాలకు నిరంతర వ్యాయామం అవసరం. అయితే పిల్లల్లో తదేకంగా ఫోన్ వాడకం వల్ల కనుగుడ్డు సామర్థ్యం తగ్గిపోతుంది. ఫలితంగా ఈ మధ్య కాలంలో డ్రై ఐస్ సిండ్రోమ్ అనే వ్యాధి బారిన పడుతున్నారు. అందువల్లనే చాలా మందికి పిల్లలకు అద్దాలు వాడడం అధికమవుతున్నది. ఎక్కువ నీటిని తాగుతూ కనురెప్పలను ఆర్పుతూ ఉండడం వల్ల సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.

— సత్యనారాయణ, నేత్రవైద్యుడు






ప్రథమ బహుమతి పొందిన ముగ్గుతో విజేత అవంతి, ముగ్గు వేస్తున్న ద్వితీయ విజేత సౌమ్య, ముగ్గు వేస్తున్న తృతీయ విజేత శ్వేత, పోటీల పర్యవేక్షకుడు శంకర్‌గౌడ్‌కు జ్ఞాపికను అందజేస్తున్న జేసీ, స్పాన్సర్ శ్రీనివాస్ చౌదరి



పుడమి మురిసేలా..

- మెదక్‌లో ఆకట్టుకున్న 'ఆంధ్రజ్యోతి' ముగ్గుల పోటీ



అందమైన రంగవల్లులు అవనికే కొత్త అందాలను తెచ్చిపెట్టాయి. మెదక్ జిల్లా కేంద్రంలో ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహించిన టాటా జెమిని టీ ముత్యాల ముగ్గుల పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ పోటీలు టేస్టు పార్ట్‌నర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్ట్‌నర్ డిగ్‌సెల్, హెల్త్ పార్ట్‌నర్ అమృతబిందు సౌజన్యంతో స్థానిక వెంకట్రావ్‌నగర్ కాలనీలోని సిద్ధార్థ్ మోడల్ హైస్కూల్ ఆవరణలో నిర్వహించారు. పోటీలకు స్పాన్సర్‌గా శ్రీనివాస్ చౌదరి వ్యవహరించగా.. అతిథిగా జేసీ నగేష్ హాజరయ్యారు.



ప్రథమ బహుమతిగా అవంతికి నగదును అందజేస్తున్న జేసీ నగేష్, ఆర్డీవో నగేష్, డీఎఫ్‌వో పద్మజారాణి, స్పాన్సర్ శ్రీనివాస్‌చౌదరి, సంధ్యారాణి, ఆంధ్రజ్యోతి జిల్లా ప్రతినిధి పరశురాం, ద్వితీయ బహుమతిని అందుకుంటున్న సౌమ్య, తృతీయ బహుమతిని అందుకుంటున్న శ్వేత


ముగ్గులను పరిశీలిస్తున్న డీఎఫ్‌వో పద్మజారాణి


నవ్య, అమృతబిందు, డిగ్‌సెల్, జెమినీ టీ, ఏబీఎన్-ఆంధ్రజ్యోతి లోగోలను వేస్తున్న విద్యార్థులు


ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు పద్మావతి, కల్యాణి


ఓ చేతిలో బిడ్డ.. మరో చేత్తో ముగ్గు


వ్యాఖ్యాత శ్రీనివాస్‌కు జ్ఞాపికను అందజేస్తున్న ఆంధ్రజ్యోతి బృందం


ముగ్గులను తిలకిస్తున్న మహిళలు

విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

నమూనా ప్రశ్నలు

1. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులు, సాధనాలు, విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ అది విద్యార్థుల్లో ఎలా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడతాయో సూచించే పథకమే పాఠ్యపథకం...అని నిర్వచించింది?

1) ఎల్.బి.స్టాండ్ 2) బోసింగ్
3) బైనింగ్ అండ్ బైనింగ్ 4) స్టీవెన్‌సన్

సమాధానం: 2

వివరణ: ఒక పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దాన్ని పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకమని అంటారు. ఇది ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాల్సిన విధానాన్ని తెలిపే ప్రక్రియ. ఇది ఉపాధ్యాయుని కార్యక్రమాలు, పాఠ్యాంశంపై ఉన్న అవగాహన తదితర అంశాలను తెలియజేస్తుంది. ఆవశ్యకత, లక్షణాలు తదితరాల ఆధారంగా పీరియడ్ పథకం లేదా పాఠ్యపథకానికి విద్యారంగ నిపుణులు వివిధ రకాలుగా నిర్వచించారు.

2. 'భారతదేశం-నదీ వ్యవస్థ'కు సంబంధించి బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు... విద్యార్థులతో భారతదేశ మ్యాప్‌లో నదులను గుర్తించడాన్ని అభ్యసింపజేస్తున్నాడు. ఇది పీరియడ్ ప్రణాళికలోని ఎన్నో బోధన సోపానం?

1) 1 2) 2 3) 3 4) 4

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్ర బోధనకు సంబంధించి పీరియడ్ ప్రణాళికలో నాలుగు బోధన సోపానాలున్నాయి. అవి...1.ఉపోద్ఘాతం(పలకరింపు, మైండ్ మ్యాపింగ్/పునశ్చరణ ప్రశ్నలు;పాఠ్యాంశ ప్రకటన); 2.పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు, భావనలను గుర్తించడం(గుర్తించడం, అవగాహన కలిగించడం, భావనల అవగాహన-చర్చ); 3.భావనల అవగాహన-చర్చ(మాట్లాడించడం, ప్రశ్నించడం, భావనలపై అవగాహన ప్రశ్నలు); 4.నైపుణ్యాల అభ్యసన(సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలు). దీనివల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలపై సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం తదితర లక్షణాలు పెంపొందుతాయి.

3. మానవులను సామాజిక సమూహాలుగా ఐక్యపరిచే పవిత్ర విశ్వాసాలు, ఆచారాల వ్యవస్థే మతం...అని అన్నది?

1) డర్ఖీహామ్ 2) జోసెఫ్ డి.నోవక్
3) పటేల్ కమిటీ 4) జాన్‌డ్యూయీ

సమాధానం: 1

వివరణ: శారీరక లక్షణాలు, తెలివితేటలు, వారసత్వ ప్రభావాలు తదితర అంశాలను భౌతికాంశాలుగా; మతం, కులం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిస్థితులు, సామాజిక వర్గాలు తదితర అంశాలను సాంఘిక అంశాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం సమాజ వికాసంలో సాంఘికాంశాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పాఠ్యప్రణాళిక, విద్యా లక్ష్యాలు, బోధన పద్ధతులు తదితరాలను సాంఘికాంశాలు శాసిస్తున్నాయి. ప్రస్తుతం సాంఘికశాస్త్ర అవగాహనకు వివిధ అంశాలు తోడ్పడుతున్నాయి. అవి...మతం, కులం, సామాజిక వర్గం, విజ్ఞానశాస్త్రం, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు. వీటిలో మతానికి డర్ఖీహామ్ ఆలోచనాత్మక నిర్వచనం ఇచ్చాడు.

4. 'పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు' అని చెప్పినవారు?

1) జాన్ వి.షైఖలిన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాన్‌రస్కిన్ 4) జేమ్స్ హెమ్మింగ్స్

సమాధానం: 3

వివరణ: సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి సముపార్జించుకున్న విజ్ఞానం, విశ్వాసం, కళ, నీతిసూత్రాలు, న్యాయం, ఆచారాలు, ఇతర సామర్థ్యాలు, అలవాట్లను మొత్తంగా కలిపి సంస్కృతిగా చెప్పొచ్చు. సాంఘికశాస్త్ర అవగాహనలో వివిధ సాంస్కృతిక అంశాలు, పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు అని ప్రముఖ బ్రిటిష్ సామాజికవేత్త జాన్ రస్కిన్(1819-1900) పేర్కొన్నాడు.

5. సామూహిక కృత్యమైన 'క్విజ్' ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పెంపొందించే అంశాలు?

1) విషయ పరిపుష్టి 2) పఠనాసక్తి
3) నైపుణ్యాభివృద్ధి 4) పైవన్నీ

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్రాలకు సమాజమే ఒక ప్రయోగశాల కాబట్టి పిల్లలు సమాజంలోని కుటుంబం, సామాజిక సంస్థలు, పాఠశాల ఉపాధ్యాయుడు, సమ వయస్సు బృందాలు, సహ విద్యార్థులు తదితరాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అయితే ఆ విధంగా నేర్చుకునేందుకు ఉపాధ్యాయుడు అనువైన వాతావరణాన్ని ఏర్పరచాలి. క్విజ్; ఆల్బమ్/స్క్రాప్‌బుక్ తయారీ; స్టాంపులు, నాణేల సేకరణ; సాంఘికశాస్త్ర మేళాల నిర్వహణ; సామాజిక సేవా కార్యక్రమాలు; సాంఘికశాస్త్ర క్లబ్బులు తదితరాలను నిర్వహించాలి. ఈ కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు బోధకుడి పాత్ర నుంచి సహకారి, సహ అభ్యాసకుడి పాత్రను పోషించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాల్లో క్విజ్ కీలకమైనది. దీనివల్ల విద్యార్థుల్లో విషయ పరిపుష్టి, పఠనాసక్తి, నైపుణ్యాభివృద్ధితో పాటు బృందాల మధ్య పోటీతత్వం పెంపొందించవచ్చు. విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికితీయొచ్చు. అదే విధంగా అభ్యసనలో యాంత్రికతను దూరం చేయొచ్చు.

ఎస్‌జిటి సోషల్ మెథడ్స్

6. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ప్రచురితమైన ఓ చిత్రాన్ని విద్యార్థులకు చూపిస్తూ...దానిపై ప్రశ్నలు అడిగాడు. విషయాధారిత ఉపగమంలో ఈ ప్రశ్నలు ఏ రకానికి సంబంధించినవి?

1) అనుమతి ప్రశ్నలు 2) వ్యాఖ్యాన ప్రశ్నలు
3) బదిలీ ప్రశ్నలు 4) పరికల్పన గురించి ప్రశ్నలు

సమాధానం: 1

వివరణ: విచారణాధారిత ఉపగమంలో ఉపాధ్యాయుడు కేవలం సౌకర్యకర్తగా ఉంటూ, విద్యార్థిలో రేకెత్తిన భావ సంచయనాన్ని, క్రమబద్ధ క్షేత్ర నియమాలతో అనుసంధానం తదితరాల ద్వారా సక్రమ అభ్యసన జరిగేందుకు కృషిచేస్తాడు. ప్రశ్నలు సొంత పరిశోధనకు గుండెకాయలాంటివి. ప్రశ్నలు సంప్రదాయ తరగతిలో ఒక భాగం. ప్రశ్నాపద్ధతులు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగకరంగా ఉండాలి. విషయాధారిత ఉపగమంలో నాలుగు రకాల ప్రశ్నలను పేర్కొన్నారు. అవి... 1. అనుమతి ప్రశ్నలు; 2. వ్యాఖ్యాన ప్రశ్నలు; 3. బదిలీ ప్రశ్నలు; 4. పరికల్పన గురించి ప్రశ్నలు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా అనుమతి ప్రశ్నలుంటాయి. ఈ రకం ప్రశ్నల ద్వారా విద్యార్థులు తక్షణమే జ్ఞానార్జన చేస్తారు.

7. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై ఆధారపడిన సాంఘిక జట్టుపనిలోని విధానం?

1) నివారణ పద్ధతి(Remidial Model)
2. అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి(Reciprocal or Mediatory Model)
3. అభివృద్ధి పద్ధతి(Development Model)
4. సాంఘిక లక్ష్య పద్ధతి(Social Goal Model)

సమాధానం: 3

వివరణ: వ్యక్తి సొంతంగా నిర్వహించిన సామాజిక పనికంటే సామూహికంగా లేదా జట్టుగా చేసిన పని ఫలితం ఎక్కువగా ఉంటుంది. జట్టుపని వల్ల నైపుణ్యాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. సాంఘిక జట్టుపనిలో నాలుగు విధానాలున్నాయి. అవి.. 1) నివారణ పద్ధతి 2) అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి 3) అభివృద్ధి పద్ధతి 4) సాంఘిక లక్ష్య పద్ధతి. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై అభివృద్ధి పద్ధతి ఆధారపడి ఉంటుంది. ఇది బృంద వైశిష్ట్యాలు, సంఘర్షణ సూత్రంపై నిర్దిష్టత కలిగి ఉంటుంది. బృందాలు పూర్తి స్వేచ్ఛ కలిగి, ఏకచ్ఛత్రాధిపత్యం కలిగి ఉంటాయి. బృందాల్లోనివారు ఆయా సంఘాల్లోని భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారు. లక్ష్యాల సాధనకు అభివృద్ధి పథంలో పయనిస్తారు.

8. భారతదేశ జీవ నదులు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు ఓ వీడియో ఆధారంగా బోధిస్తున్నాడు. ఇది సాంఘిక శాస్త్ర బోధనావనరుల్లో ఏ రకమైన వనరు?

1) భౌతిక వనరు 2) లిఖిత/అలిఖిత వనరు
3) ద్వితీయ వనరు 4) ఏదీకాదు

సమాధానం: 2

వివరణ: సాంఘికశాస్త్ర బోధన వనరులను ప్రధానంగా రెండు రకాలు విభజించొచ్చు. అవి... 1. ప్రాథమిక వనరులు(Primary Sources), 2. ద్వితీయ వనరులు(Secondary Sources). ప్రాథమిక వనరుల్లో భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఉంటాయి. కట్టడాలు, దేవాలయాలు, మ్యూజియాలు, కళాకృతులు, పాత్రలు తదితరాలు భౌతిక వనరుల కిందకు వస్తాయి. డైరీలు, ఉపన్యాసాలు, మౌఖిక చరిత్రలు, ఆడియో, వీడియో రికార్డింగ్, జనాభా రికార్డులు, చాయాచిత్రాలు, పోస్టరులు తదితరాలను లిఖిత/అలిఖిత వనరులుగా చెప్పొచ్చు.

9. భారతదేశాన్ని సందర్శించిన మొదటి విదేశీ యాత్రికుడు మెగస్తనీస్ కాగా, మనదేశాన్ని సందర్శించిన తొలి చైనా యాత్రికుడు ఎవరు?

1) ఫాహియాన్ 2) హుయాన్‌త్సాంగ్
3) అల్‌బరూని 4) మార్కోపోలో

సమాధానం: 1

వివరణ: బౌద్ధమత గ్రంథాల్లో నిక్షిప్తమైయున్న భారతీయ సంప్రదాయాల గురించి తెలుసుకునేందుకు, వాస్తవ నిరూపణల కోసం ఫాహియాన్ క్రీ.శ.399లో గుప్తుల కాలంలో దేశంలో పర్యటించాడు. భారత్‌లోని తన అనుభవాలను, భారతీయ తత్వశాస్త్ర గొప్పతనాన్ని తన 'ప్రయాణ దర్శిని'లో రాశాడు. రెండో చంద్రగుప్త మౌర్యుని కాలంలో న్యాయం, ప్రజలపై రాజుల బాధ్యతలు తదితర అంశాలను క్షుణ్నంగా వివరించాడు. ఫాహియాన్ 'ప్రయాణ దర్శిని'ని బౌద్ధమత ఇతిహాసంగా కూడా చెప్పొచ్చు.

10. రాష్ట్రంలో 2012-17 మధ్యకాలంలో పప్పు ధాన్యాల ఉత్పత్తి గురించి బోధించేందుకు ఉపాధ్యాయుడికి అనువుగా ఉండే గ్రాఫ్‌లు?

1) లైన్ గ్రాఫ్‌లు 2) బార్ గ్రాఫ్‌లు
3) సర్కిల్ గ్రాఫ్‌లు 4) చిత్రాల గ్రాఫ్‌లు

సమాధానం: 2

వివరణ: గణాంక పట్టికల వివరాలను విద్యార్థులకు వివరించడానికి గీతలు లేదా చుక్కల ద్వారా చూపే రేఖాచిత్రాలను గ్రాఫులంటారు. గ్రాఫుల్లో లైన్ గ్రాఫ్‌లు, బార్ గ్రాఫ్‌లు, సర్కిల్ గ్రాఫ్‌లు, చిత్రాల గ్రాఫ్‌లు, ప్లానల్ గ్రాఫ్‌లు ఉంటాయి. నిలువుగా లేదా అడ్డంగా పొడవైన స్తంభంలాంటి గీతల ద్వారా ఒక అంశంలో క్రమానుగత అభివృద్ధి లేదా మార్పులను బార్‌గ్రాఫ్‌ల ద్వారా చూపించవచ్చు.

11. విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

1) రోజర్ శాంక్, అతని శిష్యబృందం
2) జాన్‌డ్యూయీ, అగస్టన్
3) యశ్‌పాల్ కమిటీ
4) సెకండరీ విద్యా కమిషన్

సమాధానం: 1

వివరణ: గత సమస్యల సాధన అనుభవం ద్వారా కొత్త సమస్యలను సాధించడం విషయాధారిత వాదం. ఇది కేవలం కంప్యూటర్ ఆధారిత సమస్యల సాధనకే కాకుండా, నిత్యజీవితంలో మనిషికి ఎదురయ్యే అన్ని రకాల సాధనకు ఉపయోగపడుతుంది. వ్యక్తిగతంగా గతంలో పొందిన అనుభవాల ఆధారంగా విషయాధారిత వాదం కొత్త సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ వాదాన్ని 1980లో రోజర్‌శాంక్, ఆయన శిష్యబృందం ప్రతిపాదించారు.

- అశోకరాణి వడ్లమూరి, ప్రభుత్వ ఉపాధ్యాయిని.



సామాజిక, ఆర్థిక అభివృద్ధితో ప్రజల అలవాట్లు, ప్రాధాన్యాలు మారడం సహజం. ఆరోగ్యంపై శ్రద్ధ ఫలితంగా శుచికరమైన ఆహారం, పానీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందువల్లనే మనందరం కలబందగా పిలిచే 'అలోవేరా' ఆరోగ్య, సౌందర్య పరిరక్షణ, ఇతర ఉత్పత్తులకు డిమాండ్ క్రమేణా పెరుగుతోంది. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటే అవసరమైతే అధిక ధరలు చెల్లించి అయినా ఉపయోగించడానికి నేటి వినియోగదారులు వెనుకాడటం లేదు.

కలబంద ప్రయోజనాలు

శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది, రోగనిరోధకశక్తిని వృద్ధి పరుస్తుంది. ఆల్కలైజింగ్ ప్రభావం వల్ల జీర్ణవ్యవస్థ వృద్ధి చెందుతుంది. అజీర్తి సమస్యను నివారిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వడదెబ్బ, కాలిన గాయాలు పొడిచర్మం వల్ల సమస్యలను నివారిస్తుంది. నోటి సంబంధ వ్యాధులను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. పోషక విలువలను పెంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. శరీర వృద్ధికి తోడ్పడుతుంది. అవసరమైన విటమిన్లను శరీరానికి అందిస్తుంది. క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. కాలేయాన్ని సమర్థంగా పనిచేయిస్తుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో అలోవేరా డ్రింక్‌ను ప్రతిరోజూ తీసుకుని ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చు.

అలోవేరా డ్రింక్

స్వయం ఉపాధి

రెడీ టు డ్రింక్ / సర్వ్ జ్యూస్

సింథటిక్ శీతల పానీయాల్లో అధికశాతం పెస్టిసైడ్స్ ఉంటున్నాయని, అవి ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని అనేక స్వచ్ఛంద సేవా సంస్థలు ఆధారాలతో సహా నిరూపిస్తున్నాయి. దాంతో ప్రజల్లోనూ వాటిపై వ్యతిరేకత వస్తున్నది. అందువల్ల నాణ్యమైన ముడి పదార్థాలతో రుచికరమైన రెడీ టు డ్రింక్ / సర్వ్ కలబంద పానీయం మంచి ప్రత్యామ్నాయ శీతల పానీయం అవుతోంది.

తయారీ విధానం

నాణ్యమైన అలోవేరా జ్యూస్‌ను సేకరించాలి. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అనుసరించి దానిని రెడీ టు సర్వ్ అలోవేరా జ్యూస్‌గా తయారు చేయవచ్చు. ప్యూర్ కలబంద జ్యూస్‌తోపాటు మామిడి, స్ట్రాబెర్రీ, లీచీ, దానిమ్మ, ఇతర పండ్ల ఫ్లేవర్స్‌ను కూడా చేర్చవచ్చు. సహజ ఆహార రంగులు, ప్రిజర్వేటివ్స్‌లతో రుచికరమైన, ఆరోగ్యకరమైన అలోవేరా జ్యూస్ తయారుచేయవచ్చు. ఒకసారి తాగడానికి వీలుగా 250 మి.లీ. పరిమాణంలో బాటిలింగ్ చేయడంతోపాటు, ఇంట్లో ఫ్రిజ్‌లో ఉంచుకొని తాగడానికి వీలుగా ఒక లీటరు బాటిల్స్ కూడా ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపవచ్చు.

అవసరమైన యంత్రపరికరాలు

సుగర్ సిరప్ తయారీ యంత్రం, మిక్సింగ్ ట్యాంక్, పాశ్చరైజర్, బాటిలింగ్ యంత్రం, వర్కింగ్ టేబుల్స్, ఎస్ఎస్ పాత్రలు మొదలైనవి.

ముడి పదార్థాలు

ఫుడ్ గ్రేడ్, ఆర్గానిక్ అలోవేరా జ్యూస్ (ఫైబర్ లేకుండా, పల్ప్‌పై బర్ కూడిన), నేచురల్ ఫ్రూట్ ఫ్లేవర్స్ కలర్స్, ప్రిజర్వేటివ్స్, బాటిల్స్ లేబుల్స్, కార్టూన్ బాక్సులు మొదలైనవి.

మార్కెట్ అవకాశాలు

నాణ్యమైన పద్ధతిలో తయారుచేసిన కలబంద జ్యూస్‌కు వినియోగదారుల ఆదరణ ఉంటుంది. పాన్‌షాపులు, కిరాణా, సూపర్ మార్కెట్స్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అవసరం. ఆన్‌లైన్ విధానంలో కూడా మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. నాణ్యమైన నూతన ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమ పై ఆసక్తి ఉన్న యువతకు రెడీ టు డ్రింక్ / సర్వ్ అలోవేరా జ్యూస్ పరిశ్రమ మంచి స్వయంఉపాధి అవుతుంది.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

పరిశ్రమ వ్యయం

ఉత్పత్తి సామర్థ్యం: వెయ్యి లీటర్లు / రోజుకు
పరిశ్రమ వ్యయం: రూ.35 లక్షలు

SSC CGL TIER-II *MODEL PAPER*

(నిన్నటి స్టడీ తరువాయి)

ENGLISH LANGUAGE AND COMPREHENSION

Directions (41-60): A sentence has been given in Active/Passive Voice. Out of the four alternatives suggested below, select the one which best expresses the same sentence in Passive/Active Voice.

41. India is evolving a new plan to control her population.
(A) A new plan is evolved by India to control her population.
(B) A new plan has been evolved by India to control her population.
(C) A new plan was being evolved to control her population by India.
(D) A new plan is being evolved by India to control her population.

42. We found the lock broken last night.
(A) The lock was found by us breaking last night.
(B) The lock was found broken last night.
(C) The lock was broken by us last night.
(D) The broken lock we found last night.

43. They should shoot the traitor dead.
(A) The traitor should be shot at by them.
(B) The traitor should be shot them.
(C) The traitor should be shot dead .
(D) The traitor is shot by them.

44. Who inaugurated the fair?
(A) The fair was inaugurated by whom?
(B) The fair is inaugurated by who ?
(C) By whom was the fair inaugurated?
